

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 442 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 24 జూలై 2025 | వెల : 4/-

## పార్టీ బలోపేతానికి పాటుపడాలి



- మక్తల్ శాసనసభ నియోజకవర్గం నుంచి బిజెపిలో పెద్దఎత్తున చేరికలు
- కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోంది
- బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపు

హైదరాబాద్

;మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ శాసనసభ నియోజకవర్గం నుంచి వివిధ పార్టీలకు చెందినా నాయకులు బిజెపిలో పెద్దఎత్తున చేరారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానం తెలిపారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి పాటుపడాలి.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోంది.యూపీఏ హయాంలో యూరియా కోసం రైతులు బారులు తీరిన క్యూలైన్లలో గొడవలు జరిగి, లాఠీచార్జీలు - మిగతా3లో

జూలై 25న లింగంపేట ఆత్మగౌరవ గర్జన..

## హాజరుకానున్న కేటీఆర్

హైదరాబాద్



అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత నాయకుడు, మాజీ ఎంపీపీ ముదాం సాయిలుపై పోలీసుల దౌర్జన్యానికి నిరసనగా కామారెడ్డి జిల్లా లింగంపేటలో జూలై 25వ తేదీన ఆత్మగౌరవ గర్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. దీనికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నారు. ఏప్రిల్ 14వ తేదీన అంబేద్కర్ జయంతి సందర్భంగా జరిగిన నిరసన కార్యక్రమంలో దళిత మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు ముదాం సాయిలును పోలీసులు అవమానించారు. నిరసన తెలుపుతున్న సాయిలును దౌర్జన్యంగా ఈడ్చుకెళ్లి పోలీసులు వాహనం ఎక్కించారు. అక్కడి నుంచి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దళిత నాయకుడిపై దౌర్జన్యాన్ని అప్పట్లో అందరూ ఖండించారు. కాగా, తాజాగా సాయిలుకు మద్దతుగా లింగంపేటలో ఆత్మగౌరవ గర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై సాయిలును సత్కరించారు.



## ట్రంప్ 25 సార్లు అన్నారు

- లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ
- “కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా..?
- ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి..
- అసలు ట్రంప్ ఎవరు..? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడంలేదు



## నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధం

- భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఉపరాష్ట్రపతి ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు అధికారం ఉంది.
- ఈ ఎన్నికలు 1952 నాటి ప్రెసిడెన్షియల్ అండ్ వైస్ ప్రెసిడెన్షియల్ ఎలక్షన్స్ యాక్ట్, 1974 నాటి ఎన్నికల నియమావళి ప్రకారం నిర్వహించనున్నారు
- జగ్‌దీప్ ధన్‌కడ్ రాజీనామా నేపథ్యంలో నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం త్వరలోనే ఎన్నికల షెడ్యూల్

## కమలంలో కల్లోలమేనా?



- భారతీయ జనతా పార్టీలో వర్గాలు ఏర్పడ్డాయి అనేది నిజం
- రాజకీయ కార్యశాల కోసం వారు తప్పనిసరి పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీని ఎంచుకున్నారు
- కొన్ని మీడియా సంస్థలు ఈటెల రాజేందర్ వ్యాఖ్యల పట్ల సమయమనం పాటించగా.. ముఖ్యంగా గులాబీ అనుకూల మీడియా సంస్థలు మాత్రం మొహమాటం లేకుండా ఆ మాటలు అన్నది బండి సంజయ్ ని ఉద్దేశించే అని చెప్పేశాయి






## నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధం


**న్యూఢిల్లీ:** ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ రాజీనామా అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం తదుపరి ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఉపరాష్ట్రపతి ఎన్నికలను నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు అధికారం ఉంది. ఈ ఎన్నికలు 1952 నాటి ప్రెసిడెన్షియల్ అండ్ వైస్ ప్రెసిడెన్షియల్ ఎలక్షన్స్ యాక్ట్, 1974 నాటి ఎన్నికల నియమావళి ప్రకారం నిర్వహించనున్నారు. జగ్‌దీప్ ధన్‌కడ్ రాజీనామా నేపథ్యంలో నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం త్వరలోనే ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించనుంది. కాగా ఈ ప్రక్రియకు సంబంధించిన ఇప్పటికే పలు కీలక కార్యాచరణలు ప్రారంభమైనట్లు కమిషన్ వెల్లడించింది. లోక్‌సభ, రాజ్యసభలకు ఎన్నికైన, నామినేట్ అయిన సభ్యులతో కూడిన ఓటర్ల జాబితాను తయారు చేసినట్లు తెలిపింది. అలాగే రిటర్నింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌లను కూడా ఖరారు చేశారని సమాచారం. త్వరలోనే ఉపరాష్ట్రపతి ఎ?న్నికలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ విడుదల చేయనున్నట్లు కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ పీ. పవన్ తెలిపారు.

## గాజాలో పెరుగుతున్న ఆకలి చావులు..
## 48 గంటల్లో 20 మంది మృతి



ఇజ్రాయెల్ బలగాల దిగ్బంధనంలో విలవిల్లాడుతున్న గాజా ప్రాంతంలో ఆకలి చావుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. గడచిన 48 గంటల్లో ఈ ప్రాంతంలో 20 మంది ఆకలితో మరణించారని హమాస్ మంగళవారం ప్రకటించింది. ఇది దిగ్భ్రాంతికర పరిణామమని పాలస్తీనాలో హమాస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఆరోగ్యశాఖ డైరెక్టర్ మునీర్ అల్ బరష్ అన్నారు. గాజాలో యుద్ధం ప్రారంభమైన నాటి నుంచి మొత్తం 88 మంది ఆకలి చావులకు గురయ్యారనీ, వారిలో 20 మంది గత రెండు రోజుల్లోనే మృతిచెందడం విషమిస్తున్న పరిస్థితికి అద్దంపడుతోందని బరష్ ఆవేదన వ్యక్తంచేశారు. కాగా గాజాలో ఇప్పటివరకు తీవ్ర పోరాటానికి దూరంగా ఉన్న ప్రాంతాల్లోకి ఇజ్రాయెల్ బలగాలు చొచ్చుకుపోతున్నాయి. ఇజ్రాయెల్ సైన్యం యథేచ్ఛగా మారణహోమం కొనసాగిస్తోంది.

# 2498(ఏ) కేసుల్లో హడావుడి అరెస్టులు వద్దు




వరకట్న వేధింపుల కేసుల విషయంలో సుప్రీంకోర్టు తాజాగా ఒక కీలకమైన నిర్ణయం తీసుకుంది. ఈ 498 (ఏ) కేసు దుర్వినియోగాన్ని అడ్డుకోవడమే లక్ష్యంగా 2022లో అలహాబాద్ హైకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను సమర్థించింది. వరకట్న వేధింపుల కేసుల్లో భర్త లేదా అతడి కుటుంబ సభ్యులను తొందరపడి అరెస్ట్ చేయరాదని స్పష్టం చేసింది. దేశంలో ఇటీవలి కాలంలో వరకట్న వేధింపుల కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. చిన్న చిన్న కారణాలతో విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కడం ఒకటైతే.. వరకట్నం కోసం వేధిస్తున్నారంటూ భర్త, అత్తమామలు, ఇతర బంధువులపై 498 (ఏ) కేసులు వేయడమూ మనం చూస్తున్నాం. కొన్ని సందర్భాల్లో ఇవి తప్పుడు కేసులని న్యాయస్థానాల్లో తేలడం, పిటిషనర్లకు హెచ్చరికలు, జరిమానాలు విధించడమూ వినే ఉంటాం. దేశ సర్వోన్నత న్యాయస్థానం సైతం 498 (ఏ) దుర్వినియోగమవుతోందని, అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని పలు సందర్భాల్లో వ్యాఖ్యానించింది కూడా.

ఈ నేపథ్యంలో మంగళవారం చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయి, జస్టిస్ ఎ.జి.మసీహలతో కూడిన బెంచ్ కొన్ని కీలకమైన మార్గదర్శకాలను జారీ చేసింది. వాటి ప్రకారం..

ఎఫ్ఐఆర్ నమోదైన తరువాత కనీసం రెండు నెలలపాటు ఎలాంటి అరెస్టులు చేయకూడదు. ఈ సమయం వివాద పరిష్కారానికి అవకాశం కల్పిస్తుంది. ఎఫ్ఐఆర్ నమోదైన తరువాత ఫిర్యాదులను ముందుగా ప్రతి జిల్లాలోని ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీలకు రిఫర్ చేయాలి. ఈ కమిటీలో శిక్షణ పొందిన మధ్యవర్తులు, న్యాయ విద్య అభ్యసిస్తున్న విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, విశ్రాంత న్యాయమూర్తులు, సీనియర్ అధికారులు లేదా వారి సహచరులు ఉండాలి. ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ సభ్యులను సాక్షులుగా న్యాయస్థానాలు పిలవకూడదు. వివాద పరిష్కారానికి ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీలో జరిగే చర్చల్లో ఇరు పక్షాల వారు కనీసం నలుగురు బంధువులు (పెద్దవాళ్లు)లను భాగస్వాములుగా చేయాలి. ఆ తరువాత ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ తదుపరి చర్యల కోసం పోలీసులు, మేజిస్ట్రేట్లకు వివరణాత్మకమైన నివేదిక సమర్పించాలి. (ఇదంతా రెండు నెలల్లోపు పూర్తి కావాలి) ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీ చర్చలు జరుగుతున్న సమయంలో పోలీసులు ఎలాంటి దుందుడుకు చర్యలకు పాల్పడరాదు. అయితే సాధారణ విచారణను మాత్రం పోలీసులు కొనసాగించవచ్చు. కమిటీ సభ్యులకు, విచారణ అధికారులకు ప్రత్యేకమైన శిక్షణ కల్పించాలి. వివాదం ఫ్యామిలీ వెల్ఫేర్ కమిటీలోనే సమసిపోతే జిల్లా జడ్జీలు క్రిమినల్ కేసులను మూసివేయవచ్చు.

దుర్వినియోగం తగ్గుతుందా?

498(ఏ) దుర్వినియోగం తగ్గేందుకు ఈ కొత్త మార్గదర్శకాలు ఉపయోగపడతాయని న్యాయ నిపుణులు చెబుతున్నారు. చాలా సందర్భాల్లో ఏమాత్రం సంబంధం లేని కుటుంబ సభ్యులు తగిన పద్ధతి లేకుండానే అనవసరమైన వేధింపులకు గురవుతూంటారని, అలాంటి వాటిని ఈ మార్గదర్శకాల అమలుతో అరికట్టవచ్చునని వారు వివరిస్తున్నారు. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. సుప్రీంకోర్టు తాజా నిర్ణయానికి దారి తీసిన కేసులో భర్తతోపాటు అతడి తండ్రిని కూడా సుమారు వంద రోజులపాటు జైలు నిర్బంధం అనుభవించాల్సి వచ్చింది. వరకట్నం కోసం వేధిస్తున్నారంటూ భార్య వేసిన కేసులో హత్యాయత్నం, మానభంగం వంటి ఆరోపణలూ చేయడంతో ఆ పరిస్థితి ఏర్పడింది.

# జస్టిస్ వర్మ కోసం టాప్ లాయర్లు..
# విచారణకు సీజేఐ దూరం




జస్టిస్ యశ్వంత్ వర్మ నోట్ల కట్టల ఆరోపణల వ్యవహారంలో శరవేగంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకవైపు పార్లమెంట్‌లో ఆయన్ని అభిశంసించేందుకు ప్రయత్నాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మరోవైపు.. సుప్రీం కోర్టులో ఆయన వేసిన పిటిషన్‌పై ఇవాళ కీలక పరిణామం చోటుచేసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మ పిటిషన్ విచారణ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం వైదొలిగారు. ఈ పిటిషన్‌ను విచారించేందుకు ప్రత్యేక బెంచ్‌ను ఏర్పాటు చేయిస్తామని తెలిపారాయన. "బహుశా ఈ పిటిషన్‌ను నేను విచారణ చేయలేనుకుంటా. ఎందుకంటే.. జస్టిస్ సంజీవ్ ఖన్నా(మాజీ సీజేఐ) నేతృత్వంలో జరిగిన విచారణలో నేను భాగమయ్యాను. కాబట్టి దీన్ని వేరొక బెంచ్‌కు బదిలీ చేస్తా" అని పిటిషన్ తరఫు న్యాయవాది కపిల్ సిబాల్‌కు సీజేఐ స్పష్టం చేశారు. మార్చి 14వ తేదీన ఢిల్లీ హైకోర్టు జడ్జిగా విధులు నిర్వహించిన జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక బంగ్లాలో అగ్నిప్రమాదం సంభవించి.. కాలిన స్థితిలో నోట్ల కట్టలు కనిపించాయి. 'న్యాయవ్యవస్థలో అవినీతి..' అంటూ ఈ వ్యవహారం తీవ్ర దుమారం రేపింది. ఈ ఘటనను తీవ్రంగా పరిగణించిన సుప్రీం కోర్టు.. ఆయన్ని హుటాహుటిన అలహాబాద్ హైకోర్టుకు ట్రాన్స్‌ఫర్ చేసింది. అదే సమయంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ముగ్గురు జడ్జిల కమిటీని ఏర్పాటు చేయించింది. ఆ కమిటీ తన నివేదికను అప్పటి చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాకు అందించగా.. ఆయన దానిని లేఖ రూపంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు పంపారు. ఆ నివేదిక ప్రకారం.. జస్టిస్ యశ్వంత్ వర్మ అవినీతికి పాల్పడ్డారని, స్వచ్ఛందంగా రాజీనామాకు ఆయన అంగీకరించలేదని, కాబట్టి ఆయన్ని తొలగించాలని ఇన్-హౌజ్ కమిటీ సిఫార్సు చేసింది. అయితే తన వాదన వినకుండానే చర్యలు తీసుకుంటున్నారని సుప్రీం కోర్టులో జడ్జి యశ్వంత్ వర్మ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారణ చేపట్టాలని ఇవాళ(బుధవారం) ఆయన తరఫు లాయర్ కపిల్ సిబాల్ సీజేఐ బెంచ్‌ను కోరారు. జస్టిస్ వర్మ తరఫున కపిల్ సిబాల్‌తో పాటు ముకుల్ రోహత్గి, రాకేష్ ద్వివేది, సిద్ధార్థ్ లూథ్రాలాంటి టాప్ లాయర్లు వాదనలు వినిపిస్తుండడం గమనార్హం. ఇదిలా ఉంటే.. ఈ పార్లమెంట్ సెషన్‌లోనే ఆయనపై అభిశంసనకు చర్యలు నడుస్తున్నాయి. ఇలాంటి అభిశంసన తీర్మానం కోసం లోక్‌సభలో కనీసం 100 మంది, రాజ్యసభలో కనీసం 50 మంది సభ్యులు అభిశంసన నోటీసుపై సంతకం చేయాలి. అయితే జస్టిస్ వర్మ కేసులో ఇప్పటికే 145 మంది లోక్‌సభ సభ్యులు, 63 మంది రాజ్యసభ సభ్యులు ఇప్పటికే అభిశంసన నోటీసుపై సంతకం చేశారు. జడ్జి తొలగింపు కోసం భారత రాజ్యాంగంలోని 124, 217, 218 ఆర్టికల్స్ ప్రకారం నోటీసు దాఖలైంది. అయితే.. ఎంపీలు ఇచ్చిన అభిశంసన నోటీసును స్వీకరించిన కొన్ని గంటలకే రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి అయిన జగ్దీప్ ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేయడం గమనార్హం.

**నెక్ట్స్ ఏంటంటే..**

లోక్‌సభ స్పీకర్ , రాజ్యసభ ఛైర్మన్ సంయుక్తంగా ముగ్గురు సభ్యుల విచారణ కమిటీని నియమించనున్నారు. ఈ కమిటీలో సుప్రీం కోర్టు న్యాయమూర్తి ఒకరు, ఓ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఓ ప్రఖ్యాత న్యాయవేత్త ఉంటారు. ఈ కమిటీకి నివేదిక సమర్పించడానికి మూడు నెలల గడువు ఇస్తారు. అయితే ఈ కమిటీ ముందు తన వాదనలు వినిపించేందుకు జస్టిస్ యశ్వంత్ వర్మకు అవకాశం(మూడుసార్లు) ఉంటుంది. గతంలో త్రీజడ్జి కమిటీ సమర్పించిన నివేదికతో పాటు జస్టిస్ వర్మ వాదనలు, సాక్ష్యాలను పరిశీలించాకే స్పెషల్ కమిటీ ఒక నివేదికను సమర్పిస్తుంది. ఈపై ఇరు సభల్లో ఆ నివేదికపై చర్చ జరిగాక.. అభిశంసన తీర్మానాన్నిప్రవేశపెడతారు. దానిని 2/3 మెజారిటీతో సభ్యులు ఆమోదించాక రాష్ట్రపతికి పంపిస్తారు. అప్పుడు ఆయన తొలగింపుపై రాష్ట్రపతి సంతకం చేసి ఉత్తర్వులు జారీ చేస్తారు. అయితే ప్రస్తుతం పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడుతున్నాయి. అదే సమయంలో ఆయన పిటిషన్ సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఆగష్టు 21వ తేదీతో పార్లమెంట్ సమావేశాలు ముగియనున్నాయి. ఈ తరుణంలో ఆయన్ని తొలగించడం ఈ సెషన్‌లో సాధ్యం కాకపోవచ్చని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## భారత్-పాక్ వివాదంపై పాతపాటే ఎత్తుకున్న అమెరికా.. దీటుగా జవాబిచ్చిన భారత్

భారత్-పాక్ విషయంలో అగ్రరాజ్యం అమెరికా మళ్లీ పాతపాటే ఎత్తుకుంది. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల తగ్గింపులో అమెరికా పాత్ర కీలకమని పేర్కొంది. అంతర్జాతీయ శాంతి, భద్రతల అంశంపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో జరిగిన ఉన్నత స్థాయి చర్చలో అమెరికా రాయబారి డోరతీ షియా ఈ మేరకు వ్యాఖ్యానించారు. గత మూడు నెలల్లో ఇజ్రాయెల్-ఇరాన్, భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల తగ్గింపులో అమెరికా కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. 'ప్రపంచవ్యాప్తంగా వివాదాలకు మధ్యవర్తిత్వం వహించడం, శాంతియుత పరిష్కారాలను ముందుకు తీసుకెళ్లడంలో అమెరికా నిబద్ధతతో ఉంది. ఇటీవలే భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలను తగ్గించడంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిపాలన కీలక పాత్ర పోషించింది' అని యూఎన్ భద్రతా మండలి బహిరంగ చర్చలో వ్యాఖ్యానించారు. అమె రికా వాదనపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ మేరకు ఐరాస భద్రతా మండలిలో భారత శాశ్వత రాయబారి పర్వతనేని హరీష్ మాట్లాడుతూ.. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడం అనేది కేవలం భారత్, పాకిస్థాన్ మధ్య నేరుగా జరిగిన సైనిక చర్చల ఫలితమేనని స్పష్టం చేశారు. పాక్ అభ్యర్థన మేరకే కాల్పుల విరమణకు అంగీకరించినట్లు వెల్లడించారు. ఈ వివాదంలో ఎవరి ప్రమేయం లేదని.. ఇదే విషయాన్ని అమెరికాకు కూడా ఇప్పటికే స్పష్టంగా చెప్పినట్లు భారత రాయబారి గుర్తు చేశారు.



## లోక్‌సభలో ప్రధాని సమక్షంలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ..



లోక్‌సభలో ఈ నెల 28 నుంచి ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగనుంది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. విశ్వసనీయ వర్గాలు ఇచ్చిన సమాచారం ప్రకారం.. లోక్‌సభలో ఆపరేషన్ సింధూర్‌పై చర్చ కోసం 16 గంటల సమయం కేటాయించారు. ప్రధాని నరేంద్రమోదీ సమక్షంలో చర్చ జరగనుంది. చర్చ ముగిసిన తర్వాత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చర్చపై సమాధానం ఇవ్వనున్నారు. అటు రాజ్యసభలో కూడా ఆపరేషన్ సింధూర్‌పై చర్చ జరగనున్నట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే రాజ్యసభలో 9 గంటలపాటు చర్చ జరగనుంది. జూలై 29 నుంచి చర్చ చేపట్టనున్నారు. రాజ్యసభలో కూడా చర్చకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమాధానం ఇస్తారు. కాగా ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడ్డారు. మహిళలు, చిన్నారులను వదిలేసి పురుష పర్యాటకులే లక్ష్యంగా కాల్చిచంపారు. కొన్ని నిమిషాల వ్యవధిలో మొత్తం 26 మంది ప్రాణాలు తీశారు. వారిలో ఒకరు నేపాల్ జాతీయుడు కాగా, మిగతా వాళ్లంతా భారతీయులు. అయితే ఈ దాడికి ప్రతీకారంగా భారత్.. ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులకు పాల్పడింది.

## ట్రంప్ 25 సార్లు అన్నారు



**ఇంటర్నెట్‌డెస్క్:** భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించానని అమెరికా అధినేత ట్రంప్ 25 సార్లు చెప్పారని దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు. పార్లమెంటు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. "కేంద్రం ఏమని చెబుతుంది. ట్రంప్ కాల్పుల విరమణ చేయించారనా..? కానీ అలా చెప్పలేరు. అయినా, అదే నిజం. ఇది కేవలం కాల్పుల విరమణ వరకే కాదు. మనం చర్చించాల్సిన చాలా పెద్ద సమస్యలు ఉన్నాయి.. కాల్పుల విరమణ చేయించినట్లు 25 సార్లు ట్రంప్ చెప్పారు. అసలు ట్రంప్ ఎవరు..? అది ఆయన పనికాదు. ప్రధాని సమాధానం ఇవ్వడంలేదు. అది వాస్తవం.. " అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

**మరో సారి ట్రంప్ నోట అదే మాట..**

భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పించామని మంగళవారం కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ప్రకటించారు. ఈ ఘర్షణలో ఐదు విమానాలు కూలిపోయినట్లు చెప్పారు. కాకపోతే.. ఏ దేశానివో మాత్రం వెల్లడించలేదు. ఈ ఘర్షణ అణు యుద్ధం వరకు వెళ్లేదన్నారు. రెండు వైపులా యుద్ధవిమానాలు కూలిపోయినట్టు పేర్కొన్నారు. మరోవైపు ఇటీవల జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ భారత్ వైపు నష్టం జరిగినట్టు కనీసం ఓ గాజు పెంకునైనా చూపించాలని సవాల్ చేయడం గమనార్హం.

## దాడి చేస్తే మరాఠీలో మాట్లాడేస్తారా?'



**ముంబై:** మహారాష్ట్రలో కొనసాగుతున్న భాషా వివాదంపై రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'ఎవరైనా అకస్మాత్తుగా వచ్చి, మరాఠీలో మాట్లాడమంటూ ఆ భాష రానివారిపై దాడి చేస్తే, వారు వెంటనే మరాఠీలో మాట్లాడగలుగుతానా?.. అలా చేస్తే అది మహారాష్ట్రకే హాని కలిగిస్తుంది' అని వ్యాఖ్యానించారు. తమిళనాడులో తాను ఉన్న సమయంలో ఇలాంటి భాషా వివాదాన్ని చూశానని తెలిపారు. ఒకరోజు రాత్రి ఒంటిగంట ప్రాంతంలో తాను కారులో ప్రయాణిస్తుండగా, రోడ్డు పక్కన ఒక వ్యక్తిపై పలువురు దాడి చేయడాన్ని తాను చూశానన్నారు. తరువాత తాను జోక్యం చేసుకుని, ఆరా తీయగా, బాధితుడు ఉత్తర భారతదేశానికి చెందిన లారీ డ్రైవర్ అని తెలిసిందన్నారు. అతను హిందీలో మాత్రమే మాట్లాడగలడని, అయితే దాడి చేసిన వారు అతనిని తమిళంలో మాట్లాడాలని డిమాండ్ చేస్తున్నారని తెలుసుకున్నానన్నారు. భాషపై ద్వేషాన్ని వ్యాప్తి చేయడం ప్రమాదకరమని గవర్నర్ రాధాకృష్ణన్ పేర్కొన్నారు. ఇటువంటి చర్యలు ప్రజలను విభజించడమే కాకుండా ఇతరులు రాష్ట్రానికి రాకుండా ఉండేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాంటి పరిస్థితుల్లో కొత్త పరిశ్రమలు ఇక్కడికి రావని ఆయన హెచ్చరించారు. ప్రజలంతా పరస్పర గౌరవాన్ని పెంపొందించుకోవాలని, భాష ఎప్పుడూ హింస లేదా వివక్షకు కారణం కాకూడదని గవర్నర్ పేర్కొన్నారు. మనం మాతృభాషను చూసి గర్వపడుతూనే ఇతర బాషలను కూడా నేర్చుకోవాలని గవర్నర్ పిలుపునిచ్చారు. గవర్నర్ వ్యాఖ్యలను సమర్థించిన మహారాష్ట్ర మంత్రి గిరీష్ మహాజన్ మాట్లాడుతూ 'మరాఠీ మన మాతృభాష. అది మనకు గర్వకారణం. అయితే ఎవరైనా మరాఠీలో మాట్లాడాలని బలవంతం చేయడం లేదా వారిపై దాడి చేయడం సరైనది కాదు. మనం కూడా మహారాష్ట్రను దాటి ఎప్పుడైనా బయటకు వెళతాం. అక్కడ ఎవరైనా తమిళం లేదా బెంగాలీలో మాట్లాడాలని డిమాండ్ చేస్తే మనం ఏం చేయగలం? అని ?ప్రశ్నించారు. అన్ని భాషలను గౌరవించాలని గిరీష్ మహాజన్ అన్నారు.

## దేశంలో భారీ ఉగ్రకుట్ర భగ్నం..
## నలుగురు ఉగ్రవాదులు అరెస్ట్



అల్ ఖైదా ఉగ్రవాద సంస్థ భారత్‌లో భారీ దాడులకు ప్లాన్ చేసింది. అయితే అల్ ఖైదా కుట్రను గుజరాత్‌కు చెందిన ఏటీఎస్ పోలీసులు భగ్నం చేశారు. అల్ ఖైదాతో సంబంధం ఉన్న నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఇద్దరిని గుజరాత్‌లో అరెస్ట్ చేయగా.. ఒకరిని ఢిల్లీలో, మరొకరిని నోయిడాలో అదుపులోకి తీసుకున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత్ పాకిస్థాన్‌లోని పలు ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. అల్ ఖైదాకు సంబంధించిన ఉగ్రవాద శిబిరాలపై కూడా భారత ఆర్మీ దాడులకు పాల్పడింది. ఆ సంస్థకు చెందిన పలువురు ప్రముఖులను మట్టుబెట్టింది. దాంతో అప్పట్లోనే అల్ ఖైదా భారత్‌కు వార్నింగ్ ఇచ్చింది. ఈ క్రమంలో ఇండియన్ ఇంటెలిజెన్స్ అధికారులు అప్రమత్తయ్యారు. దేశంలో ఉగ్రవాదుల కదలికలపై నిఘా పెంచారు. ఫలితంగా ఇప్పటికే పలు ఉగ్రకుట్రలు భగ్నం అయ్యాయి. తాజాగా మరో నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ నలుగురు ఉగ్రవాదులను మహమ్మద్ ఫైక్, మహమ్మద్ ఫర్దీన్, సెపుల్లా కురేషి, జీషన్ అలీగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం వారిని అధికారులు విచారిస్తున్నారు.

# పార్టీ బలోపేతానికి పాటుపడాలి

-మొదటిపేజీ తరువాయి

జరిగిన అనేక ఘటనలు చూశాం.దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూరియా కొరత లేకుండా, ఆయా రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతోంది.అయినా ఇటీవల బిజెపిని బద్నాం చేయడానికి కొన్ని శక్తులు తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నాయి.రబీ సీజన్ కోసం తెలంగాణకు అవసరమైన యూరియా 9.5 లక్షల మెట్రిక్ టన్నులు. కేంద్రం సరఫరా చేసిన యూరియా: 12.02 లక్షల మెట్రిక్ టన్నులు. ఇది అవసరానికి మించి 2.5 లక్షల టన్నుల అదనపు సరఫరా.అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో కొన్ని ఫెర్టిలైజర్ షాపుల ముందు రైతులు బారులు తీరిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే. కేంద్రం పంపిన ఎరువులను రాష్ట్రంలోని కొంతమంది బ్లాక్ మార్కెట్‌కి మళ్లిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే. కృత్రిమ కొరత, బ్లాక్ మార్కెట్, ఎరువుల డీలర్లపై సరైన మానిటరింగ్ లేకపోవడం, సరఫరా వ్యవస్థపై రాష్ట్ర వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం.. ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వ పాలనాపరమైన వైఫల్యానికి నిదర్శనం.యూరియా బ్లాక్ మార్కెట్‌ను అడ్డుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. తెలంగాణ రాష్ట్రానికి ఎంత మేర అవసరమో అంత మేర యూరియా ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా ఉంది. అయినా రాష్ట్ర ప్రభుత్వం అబద్ధాల ప్రచారంతో రైతుల్లో



అపోహలు సృష్టిస్తోంది.మహబూబ్ నగర్ జిల్లాలోని మక్తల్ వంటి ప్రాంతం కాటన్ సీడ్ బౌల్‌గా పేరుగాంచింది. అలాంటి ప్రాంతాల్లో కూడా కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఫెర్టిలైజర్ షాపులతో కుమ్మక్కై బ్లాక్ మార్కెట్‌కు పాల్పడుతున్నారు.పంచాయతీరాజ్ ఎన్నికల్లో బిజెపి నాయకులు, కార్యకర్తలు.. వార్డు మెంబర్ స్థాయి నుంచి జడ్పీటీసీ స్థాయివరకు సిద్ధంగా ఉండాలి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు బిజెపి డిమాండ్ చేస్తోంది. అయినా దానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని బిజెపిపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటు.బిజెపిపై తప్పుడు ప్రచారం చేయడమే కాంగ్రెస్ నాయకుల ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.రాష్ట్రంలో బిజెపి కి మంచి వాతావరణం ఉంది. కాబట్టి నాయకులు, కార్యకర్తలు మధ్య ఎలాంటి మనస్పర్థలు లేకుండా కలిసిమెలిసి పని చేసి బిజెపిని గెలిపించాలి.బిజెపి మనకు తల్లిలాంటి పార్టీ. అలాంటి పార్టీకి ఎవరూ కూడా ద్రోహం చేయరాదు.మహబూబ్ నగర్ ఎంపీ స్థానంతో పాటు మున్సిపాలిటీలు, నారాయణపేట మున్సిపాలిటీ, మక్తల్ చైర్మన్ స్థాయిలలో బిజెపి విజయాలు సాధించింది.రానున్న రోజుల్లో బిజెపి రాష్ట్రంలో మరింత బలమైన వాతావరణం ఉంది. అందుకే కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారంతో ప్రజలను మభ్యపెడుతోంది.గతంలో నేను ఎమ్మెల్సీగా రాష్ట్రవ్యాప్తంగా సేవలందించాను. ఆ సమయంలో మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ప్రజలు నాపై విశేష ఆదరణ చూపారు.రేపు (జూలై 24) మహబూబ్ నగర్ జిల్లాలో నా పర్యటనలో భాగంగా బిజెపి శ్రేణులంతా ఐక్యతను ప్రదర్శించి ప్రజల్లో మరింత విశ్వాసం పెంచాలి.కొత్తవారు, పాతవారు అనే భేదం లేకుండా నాయకులు, కార్యకర్తలు అందరూ కలసికట్టుగా పని చేసి బిజెపి ని అధికారంలోకి తీసుకురావడంలో కృషి చేయాలి.

# కమలంలో కల్లోలమేనా?

**హైదరాబాద్ :** దాపరికమేమీ లేదు. దాచినంత మాత్రాన దాగదు. భారతీయ జనతా పార్టీలో వర్గాలు ఏర్పడ్డాయి అనేది నిజం. అందులో కిషన్ రెడ్డి, బండి సంజయ్ మినహా మిగతా వారంతా ఇతర పార్టీల నుంచి వచ్చినవారే.. ఇప్పుడు ఎంపీలుగా ఉన్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి, డీకే అరుణ, గోడం నగేష్, రఘునందన్ రావు, ఈటెల రాజేందర్ వంటి వారంతా ఇతర పార్టీలలో గతంలో పనిచేసినవారే. రాజకీయ కార్యశాల కోసం వారు తప్పనిసరి పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీని ఎంచుకున్నారు ఈటెల రాజేందర్, బండి సంజయ్ మధ్య ఇటీవల మాటల తూటాలు బయటికి వచ్చాయి. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు ఏమన్నారో తెలియదు గాని.. ఈటల రాజేందర్ అన్న మాటలు మాత్రం మీడియాలో సంచలనంగా మారాయి. కొన్ని మీడియా సంస్థలు ఈటెల రాజేందర్ వ్యాఖ్యల పట్ల సమయమనం పాటించగా.. ముఖ్యంగా గులాబీ అనుకూల మీడియా సంస్థలు మాత్రం మొహమాటం లేకుండా ఆ మాటలు అన్నది బండి సంజయ్ ని ఉద్దేశించే అని చెప్పేశాయి. ఇద్దరి మధ్య ఏకంగా వార్ నడుస్తోందని.. 8 మంది పార్లమెంటు సభ్యులను తెలంగాణ నుంచి గెలిపించి పంపిస్తే.. చివరికి వారు చేస్తోంది ఇది అని రాసింది. ఇంత జరిగిన తర్వాత తెలంగాణ పార్టీ అధ్యక్షుడు ఒక సర్క్యులర్ జారీ చేశారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఎవరూ మాట్లాడవద్దని.. అధిష్టానం చూసుకుంటుందని స్పష్టం చేశారు. దీంతో ఆ యుద్ధానికి తాత్కాలిక ముగింపు మాత్రమే ఆయన ఇచ్చారు..ఈటల రాజేందర్ వ్యాఖ్యలు చేసిన తర్వాత కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు ఒక్క మాట కూడా మాట్లాడ లేదు. అతని అనుచరులు కూడా సైలెంట్ అయిపోయారు.. ఆ తర్వాత బోనాల వేడుకలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పాల్గొన్నారు. ఆయన వెంట ఎమ్మెల్యే మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి కూడా ఉన్నారు. ఇద్దరు కలిసి భోజనం కూడా చేశారు. ఒకానొక దశలో ప్రీతి రెడ్డి బిజెపిలో చేరుతున్నారని వార్తలు కూడా వచ్చాయి. దానిపై అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం ఢిల్లీలో తెలంగాణ



ప్రాంతానికి చెందిన పార్లమెంట్ సభ్యులు భేటీ అయ్యారు. వీరిలో డీకే అరుణ, రఘునందన్ రావు, ఈటెల రాజేందర్, గోడం నగేష్, ధర్మపురి అరవింద్, విశ్వేశ్వర్ రెడ్డి ఉన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న సికింద్రాబాద్ ఎంపీ, కరీంనగర్ ఎంపీ ఇందులో కనిపిం చలేదు.. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి వీరంతా కూడా ఢిల్లీలో ఉన్నారు.విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ విప్ గా కొనసాగుతున్నారు. తెలంగాణ ప్రాంత పార్లమెంట్ సభ్యులకు ఢిల్లీలోని ఆయన తన అధికారిక గృహంలో విందు కూడా ఇచ్చారు. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. కిషన్ రెడ్డి సౌమ్యుడు కాబట్టి.. ఆయన గురించి పెద్దగా ప్రస్తావన ఉండడం లేదు.. కానీ ఎటొచ్చీ బండి సంజయ్ గురించే చర్చ నడుస్తోంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కి మిగతా ఎంపీలకు మధ్య గ్యాప్ ఉందని.. అందువల్లే ఆయనను విశ్వేశ్వర్ రెడ్డి పిలవలేదని కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రచారం చేస్తున్నాయి. అంతేకాదు పార్టీలో ఎంపీలకు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కి అంతరం పెరిగిపోయిందని.. ఈటెల రాజేందర్ కు మిగతా ఎంపీల సపోర్టు ఉందని.. అందువల్లే ఈ ఫోటోలు బయటికి వచ్చాయని ప్రచారం నడుస్తోంది. అయితే దీనిపై భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా విభాగం స్పందించే లోగానే జరగాల్సిన ప్రచారం జరిగిపోయింది.. వివరణ ఇచ్చే లోగానే వ్యతిరేక ప్రచారం జోరందుకుంది. 8 మంది పార్లమెంట్ సభ్యులను గెలుచుకొని.. అసెంబ్లీ ఎన్నికల్లో పర్వాలేదు అనుకునే స్థాయిలో సీట్లు సాధించుకొని.. కొన్ని జిల్లాలలో పట్టు సాధిస్తున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఇలా అంతర్గత లుకలుకలతో ఇబ్బంది పడడం.. సోషల్ మీడియాలో చర్చనీయాంశం కావడం పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతోంది. మరి ఈ పరిణామాలకు రామచంద్రరావు ఎలా చెక్ పెడతారో చూడాల్సి ఉంది.

# ఇంటినెంబర్లతో రిజిస్ట్రేషన్స్

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లాలో గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటి నంబరుతో ఆస్తుల రిజిస్ట్రేషన్లకు అనుమతి లభించింది. అక్రమ రిజిస్ట్రేషన్లను నిరోధించడానికి, పారదర్శ కతను పెంచడానికి ఇంటి కొలతలు, విస్తీర్ణం, ఎన్వోసీ వంటి నిబంధనలు తప్పనిసరి చేశారు. ఈ నిర్ణయంతో గ్రామాల్లో క్రయవిక్రయదారులకు ఊరట లభించింది. అయితే, పురపాలికలు, నగరపాలికల్లో, ముఖ్యంగా కరీంనగర్, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండితో పాటు కొత్తపల్లి, రేకుర్తిలోని 200 సర్వే నంబర్లలో ఇంకా రిజిస్ట్రేషన్లపై స్పష్టత లేకపోవడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల్లోని ఇళ్ల క్రయవిక్రయాలకు ఇంటి నంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటును అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా ఉత్తర్వులు ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతోపాటు తహసీల్దార్లు, సబ్‌రిజిస్ట్రార్లకు చేరాయి. ఇళ్ల క్రయవిక్రయాలు జరిపే క్రమంలో రిజిస్ట్రేషన్ల సమయంలో విధిగా నిబంధనలు పాటించాలని కలెక్టర్ సూచించారు. విక్రయించే ఇంటిని పరిశీలించి, ఇంటి విస్తీర్ణం కొలతలు, నాలుగు వైపులా ఉన్న వారి వివరాలు, స్లాబ్ ఏరియాతోపాటు సంబంధిత డాక్యుమెంట్లతో కూడిన ఎన్వోసీ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ చర్యలు అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట వేసి, పారదర్శకతను పెంచేందుకు ఉద్దేశించినవి అన్నారు.కాగా, గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటి నంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించిన అధికారులు, పురపాలికలు, నగరపాలికల్లో మాత్రం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కరీంనగర్ నగరపాలిక, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి పురపాలికల్లోని ఇళ్ల క్రయవిక్రయా లకు సంబంధించి ఎలాంటి స్పష్టత లేకపోవడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కొత్తపల్లి, రేకుర్తిలోని దాదాపు 200 సర్వే నంబర్లలో భూముల క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్లు ఇప్పటికీ నిషేధంలో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లోని ప్రజలు తమ ఆస్తులను క్రయవిక్రయాలు చేసుకోలేక తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు.



గ్రామాల్లో తీసుకున్న సానుకూల నిర్ణయం పురపాలికలు, నగరపాలి కలకు కూడా వర్తింపజేయాలని అక్కడి ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఇక గ్రామాలను అనుసంధానించే రహదారుల నిర్మాణ పనులు అటవీ శాఖ అనుమతులు లభించకపోవ డంతో ఏళ్ల తరబడి అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో కరీంనగర్ జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా సారంగాపూర్, రాయికల్ మండలాల్లో అత్యధిక అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. ఈ అడవుల మధ్య నుంచే పలు రహదారులు వెళ్తాయి. గతంలో ప్రభుత్వం ఈ గ్రామాలను కలుపుతూ రహదారుల నిర్మాణం చేపట్టినా, అటవీ ప్రాంతంలో అనుమతులు లేకపోవడంతో పనులు నిలిపివేశారు. కొంతకాలంగా రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు అటవీ శాఖకు ప్రతిపాదనలు పంపుతున్నప్పటికీ, ఈ సమస్యకు పరిష్కారం లభించడం లేదు. దీనివల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందడం లేదు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు త్వరగా అనుమతులు మంజూరు చేసి, నిలిచిపోయిన పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు.

## బీసీ రిజర్వేషన్లపై భాజపాది ద్వంద్వ వైఖరి

-మొదటిపేజీ తరువాయి

బిల్లుకు అసెంబ్లీలో మద్దతు ఇచ్చి.. ఇప్పుడు మరో మాట మాట్లాడుతున్నారు. ముస్లింల శాతాన్ని తీసివేయాలని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ అంటున్నారు. భాజపా పాలిత రాష్ట్రాలకు ఒక న్యాయం, తెలంగాణకు ఒక న్యాయం ఉంటుందా? యూపీ, గుజరాత్, మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్లను ఎందుకు తొలగించడం లేదు? ఆయా రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు తొలగించాకే భాజపా నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలి.

### మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు

కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత వివరాలను వెల్లడించలేదు. 3.99 శాతం మంది తమకు ఏ కులం లేదని చెప్పారు. స్వతంత్ర నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారమే మేం ముందుకెళ్తున్నాం. బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నవారే సందేహాలు లేవనెత్తుతున్నారు. కులగణన సర్వే డేటా కావాలంటే ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో ప్రవేశపెడతాం. మేం కల్పించే రిజర్వేషన్లలో మతం ప్రస్తావనే లేదు. ముస్లింల పేరుతో మరోసారి భావోద్వేగ రాజకీయాలు చేయాలని భాజపా చూస్తోంది. మూడు రైతు వ్యతిరేక చట్టాల విషయంలో ఏం జరిగిందో అందరూ చూశారు. రైతు చట్టాల రద్దు స్ఫూర్తిగా బీసీ రిజర్వేషన్ల చట్టం ఆమోదం కోసం పోరాడుతాం.

### దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలి

10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50శాతం నిబంధన దాటిపోయింది. దాని విషయంలో అడ్డురాని నిబంధన బీసీల విషయంలో ఎందుకు వస్తోంది? ఓబీసీలకు న్యాయం చేయాలని భాజపాని కోరుతున్నా. కేంద్ర పదవుల్లో తెలంగాణకు, బీసీలకు అన్యాయం జరుగుతోంది. గతంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీ నేతను తొలగించారు. ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారు. బీసీ అయిన దత్తాత్రేయను ఉపరాష్ట్రపతిని చేయాలి”అని సీఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

-మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,ఆర్టీసీ ఎండీ సజ్జనార్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన,ఇతర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మా ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టిన రోజున అసెంబ్లీ ఆవరణలో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి అయ్యాయి..దాని విలువ 6680 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారు. మహిళలు ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మా ప్రభుత్వం ముందుకు పోతుంది. ఆర్టీసీ లో మహిళలకు బస్సులు కొనుగోలు చేసి యజమానులను చేసింది. వారి చేత పెట్రోల్ బంకులు పెట్టించడం జరిగింది. ఆర్టీసీలో ఎవరు ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. గతంలో ఆర్టీసీ నిర్వీర్యం అయి ప్రైవేట్ పరం అవుతుందని అన్నారు..కానీ లాభాల్లోకి వచ్చేలా చేశాం. హ్యామ్ విధానంలో ప్రతి గ్రామం నుండి మండలానికి మండల నుండి జిల్లా కేంద్రానికి కొత్త డబుల్ రోడ్లు వచ్చే నెలలోనే ప్రారంభిస్తున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న మా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు ముందుకు తీసుకుపోతున్నామని అన్నారు.

## తెలంగాణకు భారీగా రైల్వే ప్రాజెక్టులు

**వరంగల్ :** ఒక దేశ ఆర్థిక వ్యవస్థకు రవాణా రంగం కీలకం. అందులో రైల్వే కనెక్టివిటీ ఎంతో ప్రాముఖ్యమైన రవాణా సౌకర్యం. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రం ఈ దిశగా ముందుగు సాగుతోందనే చెప్పాలి. కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా ప్రణాళికతో ముందుకు



సాగుతున్నాయి. అయితే, నిధుల కేటాయింపు సరిగా జరగడం లేదని, నిర్మాణ పనులు నత్తనడక సాగుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న రైల్వే లైన్లు, త్వరలో పూర్తి కానున్నవి, ప్రతిపాదన దశలో ఉన్నవి, సామర్థ్యం పెంచుతూ తీసుకున్న నిర్ణయాల వల్ల తెలంగాణ రవాణా రంగ చిత్రపటాన్ని మార్చే అవకాశం ఉంది. వరంగల్ జిల్లాలో రూ. 500 కోట్లతో నిర్మిస్తున్న అత్యాధునిక రైల్వే కోచ్‌ల తయారీ కర్మాగారం తెలంగాణలోని యువతకు ఉపాధి కల్పించే దిశగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ కర్మాగారాన్ని ఇటీవల సందర్శించిన రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మెగా అత్యాధునిక కర్మాగారంగా అభివర్ణించారు. దీనికి సంబంధించిన సివిల్ నిర్మాణ పనులు ఈ ఏడాది డిసెంబర్ 25 నాటికి పూర్తవుతాయని, ఉత్పత్తి 2026లో ప్రారంభమవుతుందని చెప్పారు. ఇందులో వందే భారత్ రైలు కోచ్‌లు, రైలు ఇంజన్లు, సరకు రవాణా వ్యాగన్లు ఉత్పత్తి చేస్తారు. భవిష్యత్తులో మెట్రో రైల్ కోచ్‌లు కూడా తయారు చేయవచ్చని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. రానున్న రోజుల్లో కాజీపేట రైల్వే కోచ్ కర్మాగారం స్థానిక యువతకు ఉపాధి కేంద్రంగా మారవచ్చు.భారతీయ రైల్వే వ్యవస్థలో వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టడం ఓ విప్లవాత్మక మార్పుగా అభివర్ణించవచ్చు. ప్రయాణికుల నుంచి కూడా మంచి స్పందన లభిస్తోంది. ఈ రైళ్లలో ప్రయాణించడానికి ప్యాసెంజర్స్ చాలా ఇష్టపడుతున్నారు. వారి డిమాండ్ మేరకు రైల్వే శాఖ వందే భారత్ రైళ్ల సామర్థ్యాన్ని పెంచడానికి నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్ – విశాఖపట్నం వందే భారత్ రైలు 16 బోగీలతో నడిచేది. దీన్ని ఇప్పుడు 20 బోగీలకు పెంచారు. కాచిగూడ – యశ్వంత్ పూర్ (బెంగళూరు) వందే భారత్ రైలు 8 కోచ్‌లతో ప్రయాణించేది. దీన్ని ఇప్పుడు 16 కోచ్‌లకు పెంచారు. దీంతో పాటు, సికింద్రాబాద్ – విశాఖపట్నం మధ్య నడుస్తున్న వందే భారత్ రైలును ఏలూరు, సామర్లకోటలో స్టాపేజీలను మరో ఆరు నెలలపాటు పొడిగించే నిర్ణయం రైల్వే శాఖ తీసుకుంది. దీంతో ఈ ప్రాంత ప్రజల రాకపోకలకు ఇది ఎంతో ప్రయోజనకారి అవుతోంది. ప్రజల నుంచి వచ్చిన అనూహ్య స్పందన, స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన డిమాండ్లు, ఈ స్టేషన్లలో గణనీయంగా పెరిగిన టికెట్ల ఆదాయం కారణంగా రైల్వే శాఖ ఈ రెండు స్టేషన్లలో అదనపు స్టాపేజీలను ఆరు నెలలు పెంచాలని నిర్ణయం తీసుకుంది. దీని వల్ల ఏలూరు, సామర్లకోట నుంచి హైదరాబాద్ లేదా విశాఖపట్నం వెళ్లాలనుకునే ప్రయాణికులు నేరుగా వందే భారత్ రైలు ద్వారా తక్కువ సమయంలో గమ్య స్థానం చేరే అవకాశం ఉంది.తెలంగాణలో కొత్త రైల్వే సేవలను ప్రారంభించేందుకు రైల్వే శాఖ సిద్ధమవుతోంది. హైదరాబాద్ – జోధ్‌పూర్ మధ్య కొత్తగా రోజు వారీ రైలు సౌకర్యాన్ని జులై 19 వ తేదీన ప్రారంభించారు. ఈ రైలు సేవ కల్పించాలని చాలా కాలం నుంచి హైదరాబాద్‌లోని రాజస్థానీ కమ్యూనిటీ కోరుతోంది. దీంతో పాటు, ఘట్ కేసర్– యాదాద్రిగుట్ట ఎం.ఎం.టి.ఎస్. విస్తరణకు అడుగులు పడుతున్నాయి. 2016లో మంజూరయిన ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం వంద కోట్లు కేటాయించారు. ఇక కొత్త రైల్వే ప్రాజెక్టుల ప్రతిపాదనల విషయానికి వస్తే ఔటర్ రింగ్ రోడ్ రైల్ ముఖ్యమైన ప్రాజెక్టుగా చెప్పవచ్చు. తెలంగాణ రీజనల్ రింగ్ రోడ్‌కు సమాంతరంగా 392 కిలోమీటర్ల ప్రతిపాదించిన ఈ రైల్వే ప్రాజెక్టుకు రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి సంబంధించి ఫైనల్ లొకేషన్ సర్వే కూడా మంజూరయింది. రూ. 12,408 కోట్ల వ్యయంతో నిర్మించే ఈ ప్రాజెక్టు హైదరాబాద్ నగరానికి, తెలంగాణ రాష్ట్రానికి ఓ గేమ్ ఛేంజర్ అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పడం విశేషం. ఇక హైదరాబాద్ – అమరావతి కొత్త రైలు మార్గంకు సంబంధించి భూసేకరణ పనులు జరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి గుంటూరు జిల్లాలోని నంబూరు వరకు ఈ మార్గాన్ని నిర్మిస్తారు. రూ. 2245 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. భూసేకరణ పనుల్లో కొంత జాప్యం ఉందన్న విమర్శలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ భూమిని రైల్వే శాఖకు అప్పజెప్పగానే నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని రైల్వే శాఖ చెబుతోంది.

## సంపాదకీయం

# ప్రపంచ శాంతికి అమెరికా ముప్పు


అమెరికా, కొన్ని నాటో దేశాల అండదండలతో పాలస్తీనాలోని గాజాతో సహా అన్ని ముఖ్య ప్రాంతాలపైన గత ఇరవై నెలలుగా ఇజ్రాయిల్ అత్యంత ఘోరమైన మారణకాండను సాగిస్తోంది. హమాస్ తమ దేశంపై చేసిన దాడిని సాకుగా ఇజ్రాయిల్ చూపుతోంది. హమాస్ జరిపిన అమానుష దాడిని ఆనాడు ప్రపంచం మొత్తం ఖండించింది. ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు యుద్ధోన్మాదానికి ప్రతీకగా మారిపోయాడు. ఆయన అనుసరిస్తున్న దుర్మార్గమైన వైఖరి పట్ల స్వంత దేశంలోనే తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఇప్పటికే సుమారు 59వేల మందికి పైగా పాలస్తీనా పౌరులు మరణిం చారు. వీరిలో వేలాదిమంది చిన్నారులు, మహిళలు ఉన్నారు. ఐక్యరాజ్యసమితి చేసిన పలు తీర్మా నాలను ఇజ్రాయిల్ ఏ మాత్రం లెక్క చేయకుండా పాలస్తీనాలోని నివాసిత ప్రాంతాలపైన బాంబులు కుమ్మరిస్తోంది. కానీ, ప్రపంచ ప్రజానీకం పాలస్తీనాకు పెద్దఎత్తున తమ సంఘీభావం తెలిపింది. ఎన్నో ప్రాంతాల్లో యూనివర్సిటీ విద్యార్థులు రోడ్ల మీదకు వచ్చి ఇజ్రాయిల్ సాగిస్తున్న దారుణ అణచివేతను గట్టిగా నిరసించారు. పశ్చిమాసియాలోని ఇటీవలి పరిణామాలు ప్రపంచ దేశాలకు ఆందోళన కలిగిస్తున్నాయి. వీటి వెనుక అమెరికా పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. లెబనాన్, సిరియా దేశాలపై విమాన దాడులతో ఇజ్రాయిల్ విరుచుకుపడింది. యెమెన్ దేశంలోని ఓడ రేవులు, విద్యుత్ ప్లాంట్ల పైన దాడులు చేసింది. అమెరికాతో అంటకాగుతూ ఇజ్రాయిల్ పేట్రేగిపోతోంది. ప్రపంచ దేశాలకు ప్రజాస్వామ్యం గురించి, మానవ హక్కుల గురించి నీతిసూత్రాలు వల్లించే అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న ఘోరమైన ఊచకోతను ఏ విధంగానూ కట్టడిచేయకపోగా, పాలస్తీనా అమాన వీయ దాడులకు అన్ని విధాలా సహాయపడుతోంది. ఇజ్రాయిల్ కు ఆర్థిక వనరులను సమకూరుస్తూ, యుద్ధ సామగ్రిని అమ్ము తోంది. ఇరాన్, ఇజ్రాయిల్ దేశాల మధ్య జరిగిన యుద్ధ ప్రభావం అనేక దేశాలపై పడింది. ఒకపక్క అణుశక్తిని కలిగి ఉన్న అమెరికా, ఇజ్రాయిల్ వంటి దేశాలు మరో ప్రక్క ఇరాన్ మాత్రం అణు బాంబులను తయారు చేయ డానికి వీల్లేదని నీతులు వల్లించడం పెద్ద విచిత్రంగా ఉంది. ఐక్యరాజ్య సమితిలో తనకున్న వీటో అధికారాన్ని సైతం అమెరికా ఇప్పటికే పలు దఫాలు దుర్వినియోగం చేసింది.ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలకు అమెరికా అనుసరిస్తున్న దుందుడుకు వైఖరే ముఖ్య కారణం. ప్రపంచ శాంతికి ప్రథమ శత్రువు, పెద్ద అవరోధం అమెరికానే. తమ దేశ రక్షణ రంగ వ్యాపారం కోసం, లాభాపేక్షతో వివిధ దేశాల మధ్య ఉద్రిక్తతలు సఅష్టించి అమెరికా ఆయుధాలు అమ్ముకుంటోంది. రష్యా నుండి ఉత్పత్తులు కొనుగోలు చేస్తే 500 శాతం సుంకాలు విధిస్తామని, బ్రిక్స్ దేశాలపై పది శాతం అదనపు టారిఫ్ విధిస్తామని ట్రంప్ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. జి7, షాంఘై, బ్రిక్స్, నాటో వం టివి ఎన్ని కూటములున్నా, అంతర్జాతీయ సదస్సులు అనేకం జరుగుతున్నా ఇజ్రాయిల్‌ను ఒంటరిపాలు చేయడంలో విఫలమ య్యాయి. ప్రపం చానికి ఎటువంటి చక్రవర్తి అవసరం లేదని బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డ సిల్వా నిర్మొహమా టంగా ప్రకటించడంఒక పెద్ద ఉపశమనంగా భావించాలి. అమెరికా ఆధిపత్యానికి ధీటుగా ప్రపంచం ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నదని ఆయన విస్పష్టంగా ప్రకటించాడు. గత దశాబ్ద కాలంగా మన దేశ ప్రభుత్వం అనుసరి స్తున్న విదేశాంగ విధానం అస్తవ్యస్తంగా మారింది. పాలస్తీనా విషయంలో ఈ వాస్తవం చాలా స్పష్టంగా బహిర్గతమైంది. భారత్ ఎల్లప్పుడూ శాంతి, సామరస్యం వైపు గట్టిగా నిలబడిన చరిత్రను కలిగి ఉంది. అమెరికా, ఇజ్రాయిల్ జోడీ అవలంబిస్తున్న ఆధిపత్య, అరాచక ధోరణులను ఎప్పటికప్పుడు అడ్డుకోవ డంలో మన దేశం వెనుకబడింది. ఇది ఉద్దేశ పూర్వకంగా తీసుకున్న వైఖరి గానే భావించాలి. ఐక్యరాజ్యసమితి చేసిన పలు తీర్మానాల సందర్భాల్లో మన దేశం పాలస్తీనాకు అండగా నిలబడ లేదు. ఎన్నో దశాబ్దాలుగా మనం అనుసరించిన సాంప్రదా యక విదేశీ విధానాన్ని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పక్కన పడేసి, అమెరికా కనుసన్నల్లో నడవడం వల్ల మన దేశ గౌరవ, ప్రతిష్టకు భంగం వాటిల్లింది. ఇరాన్ పై ఇజ్రాయిల్, అమెరికా చేసిన సైనిక దాడిని కూడ మన ప్రభుత్వం ఖండించలేదు. గతంలో ప్రధానమంత్రిగా వాజ పేయి నేతృత్వంలోనున్న ప్రభుత్వం కూడా పాలస్తీనా విష యంలో ఈ విధమైన దుస్సాహస వైఖరిని తీసుకో లేదు. ఐక్యరాజ్యసమితి తీర్మానాల ప్రకారం పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించి, ఆ దేశం ఏర్పాటుకు తగిన చర్యలు వెంటనే తీసుకోవాలి. అందుకు భారత్ తగిన ప్రయత్నం చేయాలి. పాలస్తీనాను అన్నివిధాలా ఆదుకో వాలి. మానవతా సహాయం అందించాలి. వీటితో పాటు పశ్చి మాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు అవసరమైన అన్ని ప్రయత్నాలు చేయాలి. అమెరికాకు వంత పాడే పద్ధతులను భారత్ ఇప్పటికైనా విడనాడాలి.

# విశ్వనరుడు గుర్రం జాషువా



ఒక అంటరాని వాడు, పవిత్రమైన హిందూ గ్రంథాలు ,కావ్యాలు చదువు తున్నాడని ఇటు హిందూ ఛాందసులు కన్నెర్రజేస్తే, క్రైస్తవుడై వుండి హిందూ నాటకాలు రాసి హిందూ మత ప్రచారానికి తోడ్పడు తున్నాడని క్రైస్తవ మతాధిపతుల ఆగ్రహానికి గురైనాడు జాషువా. ఒక వంక దారిద్ర్యం, మరోవంక కుల మత వివక్ష. బాల్యంనుంచే జాషువా ఎన్నో అవమానాల్ని, అవ హేళనల్ని, ఛీత్కారాలను ఎదుర్కొన్నాడు. చిన్నతనం నుంచే తిరగబడే తత్త్వంతో వీటన్నింటినీ అధిగమించిన జాషువా, విద్యార్థి దశనుంచే వ్యంగ చిత్రాలు గీయడం, గొల్లసుద్దులు పాడుకోవడం, లలిత కళల పట్ల ఆసక్తి పెంచు కొన్నాడు. దీపాల పిచ్చయ్యశాస్త్రి, జూపూడి హనుమచ్ఛాస్త్రి వంటి కొందరు జాషువా ఉన్నతికి తోడ్పడితే, మరి కొందరు జాషువాను కులం పేరుతో తీవ్రంగా అవమానించారు. జీవితంలో ఎన్నోసార్లు, ఎన్నోచోట్ల జాషువా కులం తెలుసుకొని అవమానించినా, ఆవేదనకు లోనైనా, నిరుత్సాహ పడక, “కళకు కుల మతాలున్నాయా?” అని ప్రశ్నిస్తూ, ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని గొప్పకవిగా ఖ్యాతిని పొందారు. “విశ్వనరుడ నేను” అని సామాజిక వాస్తవికతను నిర్భయంగా చాటాడు. పుట్టుకతో దళితుడైనా, పట్టుదలతో కవిశేఖరుడై, నవయుగ కవిచక్రవర్తి, తమ కవితా ప్రతిభతో తెలుగు సాహితీ లోకంలో ప్రజ్వరిల్లిన తేజోమూర్తి జాషువా. ఆయన సమకాలీన కవిత్వ ఒరవడి యైన భావ కవిత్వపు రీతి నుండి పక్కకు జరిగి, సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేశాడు. జాషువా 1895, సెప్టెంబర్ 28 న గుర్రం వీరయ్య, లింగమ్మ దంపతులకు ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరు జిల్లా వినుకొండ మండలం చాట్రగడ్డపాడులో జన్మించాడు. తండ్రి యాదవులు, తల్లి మాదిగ. మూఢాచారాలతో నిండిన నాటి సమాజంలో అవమానాలకు లోనైనాడు. అయినా జాషువా ఊరుకొనే వాడు కాదు, తిరగ బడేవాడు. అగ్రవర్ణాల పిల్లలు కులం పేరుతో హేళన చేస్తే, తిరగబడి వాళ్ళను కొట్టాడు. 1910లో మేరీని పెళ్ళి చేసు కున్నాడు. అయినా ఆయన కుటుంబాన్ని క్రైస్తవ సమాజం నుండి బహిష్కరించారు. మిషనరీ పాఠశాలలో నెలకు మూడు రూపాయల జీతంపై ఉద్యోగం చేసేవాడు. తర్వాత రాజమండ్రి వెళ్ళి 1915-16 లలో అక్కడ సినిమా వాచకుడిగా పని చేసాడు. టాకీ సినిమాలు లేని ఆ రోజుల్లో తెరపై జరుగుతున్న కథకు అనుగుణంగా నేపథ్యంలో కథను, సంభాషణలను చదువుతూ పోవడమే ఈ పని. తరువాత గుంటూరులోని లూథరన్ చర్చి నడుపుతున్న ఉపాధ్యాయ శిక్షణాలయంలో ఉపాధ్యాయుడిగా 10 సంవత్సరాల పాటు పనిచేసాడు. తరువాత 1928 నుండి 1942 వరకు గుంటూరు లోనే ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడిగా పనిచేసాడు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో యుద్ధ ప్రచారకుడిగా కూడా పనిచేసాడు. 1957-59 మధ్య కాలంలో మద్రాసు రేడియో కేంద్రంలో కార్యక్రమ నిర్మాతగా పని చేసాడు. చిన్నతనం నుండి జాషువాలో సృజనాత్మక శక్తి ఉండేది. బాల్య స్నేహితుడూ, తరువాతి కాలంలో రచయితా అయిన దీపాల పిచ్చయ్య శాస్త్రి సాహచర్యంలో ఆయనకు కవిత్వంపై ఆసక్తి కలిగింది. జూపూడి హనుమచ్ఛాస్త్రి వద్ద మేఘసందేశం,రఘువంశం, కుమార సంభవం నేర్చుకున్నాడు. జాషువా 36 గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికలు రాసాడు. కళకు కులమతాలున్నాయా? అంటూ జాషువా ప్రశ్నిస్తూ “నా కవితా వధూటి వదనంబు నెగాదిగ జూచి, రూపు రేఖా కమనీయ వైఖరులు గాంచి భళీభళీబీ యన్నవారే, మీదేకుల మన్న ప్రశ్న వెలయించి, చివాలున లేచిపోవుచో బాకున గ్రుమ్మినట్లగున్ పార్థివ చంద్ర! వచింప సిగ్గగన్!” అంటూ వెంకటగిరి రాజా గారికి తన ఆవేదన చెప్పుకున్నాడు. “కుల మతాలు గీచుకున్న గీతలు జొచ్చి పంజరాన గట్టు వడను నేను నిఖిలలోక మెట్లు నిర్ణయించిన నాకు తరుగు లేదు విశ్వనరుడ నేను’. అయితే కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డాడు. జాషువా, ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడు. అగ్రవర్ణ దురహంకారాలను చవి చూసిన జాషువా సౌమ్య పదజాలం తోనే వాటిని ఎదిరించాడు. ఓ సందర్భంలో ఆయనే చెప్పినట్లు “నాకు గురువులు ఇద్దరు... పేదరికం, కులమత బేధం. ఒకటి సహనాన్ని నేర్పితే, రెండవది నాలో ఎదిరించే శక్తిని పెంచింది. “ఆయన కవిగా, వ్యక్తిగా విరాట్రూప ప్రదర్శనకు నేపథ్యాలు. ఆయన
క్రమంగా ఆయన నాస్తికత్వం వైపు జరిగాడు. బాల్య స్నేహితుడు, తరువాతి కాలంలో రచయిత అయిన దీపాల పిచ్చయ్య శాస్త్రి సాహచర్యంలో ఆయనకు కవిత్వంపై ఆసక్తి కలిగింది. జూపూడి హనుమచ్ఛాస్త్రి వద్ద మేఘసందేశం, కుమార సంభవం, రఘు వంశం నేర్చుకున్నాడు. జాషువా 36 గ్రంథాలు, మరెన్నో కవితా ఖండికలు వ్రాశాడు. వాటిలో ప్రముఖమైనవి...క్రీస్తుచరిత్ర , గబ్బిలం, పిరదౌసి, రుక్మిణీ కళ్యాణం, శ్మశాన వాటిక, వివేకానంద, జేబున్నీసా, నాగార్జున సాగరం, కాందిశీకుడు. ‘నా కథ’ పేరుతో ఆత్మకథను కూడా వ్రాసు కున్నారు. ఆయన మనో భావాన్ని దళిత యువకుడి ద్వారా చక్కగా చెప్పాడు.”వాని నుద్ధరించు భగవంతుడే లేడు, మనుజెడెట్లు వాని గనికరించు, వాడు జేసికొన్న పాపకారణ మేమో యింత వరకు వాని కెరుకలేదు.””ఆ యభాగ్యుని రక్తంబు నాహరించి యినుపగజ్జెల తల్లి జీవనము సేయు, గసరి బుసకొట్టు నాతని గాలిసోక నాల్గు పడగల హైందవ నాగరాజు”. ఇలా చెప్పుకుంటూ పోతే, ప్రతి పద్యాన్ని ఉదహరించ వచ్చు.”సుకవి జీవించు ప్రజల నాల్కల యందు” అనే ఈ పద్యంలో కవిలోకానికి జాషువా సముచిత స్థానం కల్పించాడు. తిరుపతి వెంకట కవులలో ఒకరైన చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి, జాషువా కాలికి గండ పెండేరం తొడిగి “ఈ కవీశ్వరుని పాదం తాకి నా జన్మ ధన్యం చేసుకున్నాను” అన్నాడు. అది తనకు లభించిన “అత్యున్నత పురస్కారం”గా జాషువా భావించాడు.1964లో క్రీస్తు చరిత్రకు “కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు” లభించగా, ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యునిగా నియమితుడయ్యాడు. 1970లో ఆంధ్ర విశ్వ విద్యాలయము కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది. భారత ప్రభుత్వము పద్మభూషణ పురస్కారం అందజేసింది.విశ్వనాథ సత్యనారాయణ, జాషువా ఒక మధుర కవి అని, ఒకానొక మాధుర్యం ఆయన కవిత్వంలో శారదాదేవి అనుగ్రహం చేత లభించిందని అన్నాడు. “ఆయన వ్రాసిన శిశువు (పాపాయి) అనే ఖండికను ఘంటసాల అద్భుతంగా గానం చేశారు. ఈ సందర్భంలో ఈ పాట రికార్డింగ్ జరిగే సమయంలో జాషువా, ఘంటసాల యింటికి వెళ్ళి, బయట అరుగు మీద కూర్చున్నారట. ఘంటసాల, బయటకు వచ్చి, “ఏమిటండీ! బయటనే కూర్చున్నారు” అని అడిగితే, “నేను అంటరాని కులమునకు చెందిన వాడను, మీరు బ్రాహ్మణులు, మీ అనుమతి లేకుండా లోపలి ఎలా రాగలను?” అన్నారట జాషువా. అందుకు, ఘంటసాల “నాకు అటువంటి పట్టింపులు లేవు, మీరు స్వేచ్ఛగా లోపలి రావచ్చు. పైగా మీరు సరస్వతీ పుత్రులు. మీరు అంటరాని వారైతే, సరస్వతీ దేవి కూడా అంటరానిదనే కదా అర్థం!” అని చెప్పియింటి లోకి సాదరంగా తీసుకొని వెళ్లి, తన సహృదయాన్ని చాటుకొన్న ధన్యజీవి ఘంటసాల. కవితా విశారద, కవికోకిల, కవి దిగ్గజ - నవయుగ కవి చక్రవర్తి, మధుర శ్రీనాథ, విశ్వకవి సామ్రాట్ గా ప్రసిద్ధ డయ్యాడు. “వడగాల్పు నా జీవితమైతే, వెన్నెల నా కవిత్వం” అని జాషువా అన్నది అక్షర సత్యం. “రాజు మరణించె నొక తార రాలిపోయె, సుకవి మరణించె నొక తార గగనమెక్కె, రాజు జీవించు రాతి విగ్రహముల యందు, సుకవి జీవించు ప్రజల నాల్కల యందు”. “ సత్కవీంద్రుని కమ్మని కలము, నిప్పులలోన గఱగిపోయె ! యిచ్చోటబీ నే భూము లేలు రాజన్యుని యధికార ముద్రిక లంతరించె! యిచ్చోటబీ నే లేఁత యిల్లాలి నల్లపూసల సౌరు, గంగలో గలిసిపోయె! యిచ్చోటబీ నెట్టి పేరెన్నికం గనుఁగొన్న చిత్ర లేఖకుని కుంచియ, నశించె! ఇది పిశాచులతో నిటాలేక్షణుండు గజ్జె గదలించి యాడు రంగస్థలంబుబీ ఇది మరణ దూత తీక్షణమౌ దృష్టు లొలయ నవనిఁ బాలించు భస్మ సింహాసనంబు”. స్మశాన వాటిక లోని ప్రతి పద్యం మన గుండెలను పిండుతుంది. చివరికి జూలై 24, 1971న గుర్రం జాషువా లోకం వదిలి వెళ్ళారు. కాని ఆయన మరణవార్త బయటి ప్రపంచానికి చెప్పని ఇంటి వాతావరణం. అంతిమ యాత్ర అయిన వారు వెంట లేకుండా సాగింది. సమాజం ఆయనను చిన్న చూపు చూసింది, దూరంగా పెట్టిందని మధనపడిన జాషువా చివరి దశలో కుటుంబ సభ్యులు ఆయనను దూరం చేశారు.

# అపర భగీరథుడు ఆర్థర్ కాటన్



“నిత్య గోదావరీ స్నాన పుణ్యదోయోమహామతిః, స్మరామ్యాం గ్లేయ దేశీయం కాటనుం తం భగీరథం” ఆంధ్ర ప్రదేశ్ లోని ఉభయ గోదావరి నదీ తీర వాసులు గోదావరీ స్నానాల సమయంలో సంకల్పం చేసేప్పుడు పఠించే సాంప్రదాయం ఆచరిస్తారు. అపర భగీరథుడైన ఆంగ్లేయ ఇంజినీర్ సర్ ఆర్థర్ కాటన్ కారణంగా తాము నిత్యం ఉదయాన్నే గోదావరి స్నానమా చరించే భాగ్యం కలిగిందన్నది దాని సారాంశం. కేవలం గోదావరి స్నానమాచరించే అవకాశమే కాదు, తమ జీవితాల్లో సమూల మార్పులకు మూలం ఆర్థర్ కాటన్ ఆలోచనే అని గోదావరి తీర వాసులు నేటికీ విశ్వసిస్తారు. అందుకు అనుగుణంగా ఆయనను నిత్యం తమ పూజా మందిరంలో కొలిచేవాళ్లు, తమ ఇంటి వద్ద, సమీపాలలో కాటన్ మహాశయుని విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఆరాధించేవాళ్లు చాలామంది కనిపిస్తారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రగతిలో అనేక అంశాలలో గోదావరి, కృష్ణా తీరం ముందు ఉండడంలో కాటన్ శ్రమ ఉందని భావించక తప్పదు. కాటన్ దొర అని గోదావరి ప్రజలు అభిమానంగా పిలుచుకొనే జనరల్ సర్ ఆర్థర్ కాటన్ (మే 15, 1803 - జూలై 24, 1899) బ్రిటిషు సైనికాధికారి, నీటిపారుదల ఇంజనీరు. కాటన్ తన జీవితాన్ని బ్రిటిషు భారత సామ్రాజ్యములో నీటిపారుదల, నావికాయోగ్యమైన కాలువలు కట్టించడానికి జీవితాన్ని ఫణంగా పెట్టిన మేధావి, కార్యశీలి. కాటన్ 15 ఏళ్ల వయసులో ఈస్ట్ ఇండియా కంపెనీ ఇంజనీరింగు సర్వీసుల్లో చేరి శిక్షణ పొందారు. 1819లో రాయల్ ఇంజనీర్స్ దళంలో సెకండ్ లెఫ్టినెంట్‌గా నియమితుడైన ఆయన విధి నిర్వహణలో భాగంగా 18 ఏళ్ల వయసులో భారత దేశానికి వచ్చి మొదటిసారిగా మద్రాస్‌లో ఉద్యోగిగా పనిచేశారు. అక్కడి నుంచి ఈస్ట్ ఇండియా కంపెనీ తరుపున దక్షిణ భారత చెరువుల శాఖకు ఇంజనీర్‌గా నియమితులయ్యారు. ఆ సమయంలో 1828-29 మధ్య కాలంలో కావేరీ నది వరద సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేశారు. కరువు పీడిత ప్రాంతం గోదావరి డెల్టాగా రూపాంతరం చెందడంలో ధవళేశ్వరం వద్ద నిర్మించిన ఆనకట్ట ప్రధాన పాత్ర పోషించింది. అప్పటి జిల్లా అధికారిగా ఉన్న సర్ హెన్రి మౌంట్ పంపించిన నివేదిక ఆధారంగా ఆనకట్ట నిర్మాణం ఆలోచన తెరమీదకు వచ్చింది. ఆర్థర్ కాటన్ అనే ఇంజనీరుకు సదరు ప్రతిపాదన అప్పగించి, సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని బ్రిటీష్ ప్రభుత్వం అప్పగించడంతో ఆయన అందుకు అనువైన ప్రాంతం కోసం సుదీర్ఘ అన్వేషణ చేశారు. అలా 1840లోనే కృష్ణా నదిపై ఆనకట్ట నిర్మాణ సాధ్యాసాధ్యాలపై ఆయన రూపొందించి, ప్రభుత్వానికి సమర్పించిన నివేదికను అప్పటి మద్రాసు గవర్నరు మార్కస్ ట్వేల్ డేల్ ఆమోదించారు. లండన్‌లోని బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆమోదానికి పంపించారు. ప్రాజెక్టు రిపోర్టును పరిశీలించిన తర్వాత, 1846 ధవళేశ్వరం వద్ద గోదావరిపై ఆనకట్టను కాటన్ ఆధ్వర్యంలో నిర్మించేందుకు లండన్ నుంచి అనుమతి లభించింది. 1847 ఏప్రిల్ నెలలో ఆనకట్ట నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఆనకట్ట నిర్మాణంలో పది వేలమంది కూలీలతో పాటుగా ఐదు వందల మంది వడ్రంగులు, ఐదు వందల మంది కమ్మరులను వినియో గించారు. ధవళేశ్వరం వద్ద గోదావరి సుమారుగా 6 కి.మీ. వెడల్పు ఉంటుంది. 1847 అగస్టు మూడో వారంలో రైల్వే వ్యాగన్ల ద్వారా ఉక్కు, రాయిని ధవళేశ్వరానికి తరలించారు. దాంతో యంత్ర సామాగ్రితో నిర్మాణపు పనులు ముమ్మర మయ్యాయి. నది ఒడ్డుకు చేర్చిన రాళ్లు, ఇతర సామగ్రిని పడవల ద్వారా నదిలోని నిర్మాణ ప్రాంతానికి రవాణా చేసేవారు. ఇందుకు 25 టన్నుల భారం మోయగల 18 నావలను వినియోగించారు. కాటన్ కు కూలీలతో పాటుగా ఇంజనీర్లయిన భారతీయులు కూడా కొందరు తోడుగా ఉన్నారు. వారిలో తొలి నాటి ఇంజనీర్లలో ఒకరైన రాజ్ బహుదూర్ వీణం వీరన్న కూడా ఉన్నారు. కాటన్ పర్యవేక్షణలో ఈ ఆనకట్టను వేగంగా పూర్తి చేశారు. తర్వాత 1852 గన్నవరం అక్విడక్టు పనులు కూడా కాటన్ ప్రారంభించారు. ఐదేళ్ల లోనే నిర్మాణం జరగడంతో 1852 నాటికి అందుబాటు లోకి వచ్చింది. ధవళేశ్వరం వద్ద ప్రస్తుతమున్న సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్‌కి పూర్వ రూపంగా ఆనకట్ట ఉండేది. అనేక వరదల తాకిడికి ఆనకట్ట దెబ్బ తినడంతో చివరకు 1970వ దశకంలో కొత్తగా బ్యారేజ్ నిర్మాణం చేశారు. 20వ శతాబ్దం తొలినాళ్లలోనే ఆయా ప్రాంతాల్లో వెనువెంటనే ఆరు లక్షల ఎకరాల భూమి సాగు కిందికి రావడం తో పాటు, పారిశ్రామి కాభివృద్ధి, విస్తారంగా పంటలు, రవాణా సదుపాయాలు ధవళేశ్వరం ఆనకట్ట ద్వారా గోదావరి జల ప్రవాహం ద్వారా లభించాయి. కృష్ణానదిపై విజయవాడ వద్ద ఆనకట్టకు ప్రోద్బలం కూడా కాటన్ దే. ఆయన బెంగాల్, ఒడిసా, బీహారు, మొదలైన ప్రాంతాల నదులను మానవ ఉపయోగం చేయడానికి ఎన్నో పరిశోధనలు, పరిశీలనలు చేశాడు. తెలుగు వారే కాదు తమిళులు, ఒరియాలు, బెంగాలీలు, ఒరియాలు, బీహారీలు మొత్తం భారతీయులే ఆయనకు ఎంతో రుణ పడి ఉంటారు. తమపాలిట దుఃఖదాయినిగా ఉన్న గోదావరిని, ప్రాణదాతగా మార్చిన ఆర్థర్ కాటన్... అపర భగీరథునికి, ప్రాతః స్మర స్మరణ చేయడం తప్ప ఏమిచ్చుకో గలరు.

# ఉప్పల్ డివిజన్ లో నెలకొన్న డ్రైనేజీ, మంచినీటి సమస్యలను పరిష్కరించాలి





**జలమండలి అధికారులను కలిసి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు**

**ఉప్పల్,జూలై 23 (సూర్యరేఖ)**హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్, సివరేజ్ బోర్డ్ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్,డిప్యూటీ జనరల్ మేనేజర్ రజనీకాంత్ రెడ్డి,లను ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో కలిసి ఉప్పల్ డివిజన్ లోని నీటి సరఫరా,డ్రైనేజీ వ్యవస్థ సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మార్నేని ఫణీంద్ర మాట్లాడుతూ... లక్ష్మారెడ్డికాలనీ మిషన్ భగీరథ నీటి కనెక్షన్లు కొందరికి ఇచ్చారని మరో 20 మీటర్లు ఎక్స్టెన్షన్ చేస్తే మిగతా వారికి కూడా అందుబాటులోకి వస్తాయని అధికారులకు వివరించినట్లు తెలిపారు.

సబ్ స్టేషన్ ఎదురుగా గల రాఘవేంద్రనగర్ కాలనీ నుండి లక్ష్మారెడ్డికాలనీ వరకు డ్రైనేజీ నీరు ప్రవహిస్తున్నది. నీటి సరఫరాలో డ్రైనేజ్ నీరు కలిసి కలుషితమవుతున్నాయి.భరత్ నగర్ అను ఫర్నిచర్ పక్కన గల్లీలో మంచినీటి సరఫరా రావడం లేదని, కొన్ని కాలనీలలో గత ప్రభుత్వం లో ఒక రూపాయి చొప్పున బిల్లు కట్టమని వచ్చిందని,ప్రస్తుతం ఇష్టారహితంగా రూ.15వేలు నుండి 20వేల వరకు బిల్లు ఇస్తున్నారని పేర్కొన్నా రు.దానిపైన వివరణ కోరడం జరిగింది.వాటర్ మీటర్లు సక్రమంగా లేక అడ్డగోలుగా బిల్లు వస్తున్నాయని పద్మావతికాలనీ, గణేష్ నగర్ కావేరి నగర్,సెవెన్ హిల్స్ కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి వ్యవస్థ సక్రమంగా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు షామీర్ పేట్ ధర్మారెడ్డి ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ కోశాధికారి దువ్వల రమేష్,జూలూరి శ్రీధర్ గుప్తా బింగి దశరథ గౌడ్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,ఈగ లక్ష్మణ్,మామిళ్ళ బాలరాజు మినంపల్లి సురేష్ గౌడ్,పునీందర్,కట్టా కృష్ణరెడ్డి వెంకట్, జయరాం సాయిరాం కార్తీక్ పాపిరెడ్డి సిద్ధూ, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో బోనాలకు భారీగా ఏర్పాట్లు.!





**ఆలయాల వద్ద సౌకర్యాలకు రూ.30 లక్షల నిధుల మంజూరు..**
**కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జూలై 23 (సూర్యరేఖ)** ఉప్పల్ లో బోనాలకు భారీగా ఏర్పాట్లను చేయనున్నట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మహంకాళి, పోచమ్మ ఆలయాలతో పాటు ఇతర ఆలయాల వద్ద కూడా అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు. బోనాలను పురస్కరించుకొని డివిజన్ కు రూ.30 లక్షల నిధులను మంజూరు చేయించినట్టుగా చెప్పారు. ప్రతి ఆలయం వద్ద లైట్లు,పారిశుధ్యం, మంచినీరు ఇతర అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు.బుధవారం పలు విభాగాల అధికారులతో కలిసి రజిత పరమేశ్వర్ రెడ్డి డివిజన్ లోని పలు ఆలయాలను సందర్శించి కల్పించాల్సిన సౌకర్యా లను గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో ఈ.ఈ.హరిలాల్ డి.ఈ.వెనీల్ గౌడ్, డిఈ.చందన,ఏ.ఈ.రాజ్ కుమార్ ఎంటమాలజీ ఏఈ నరేష్ రెడ్డి జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ డిఈ రవీందర్ ఆలయ కమిటీ సభ్యులు బిక్కు మల్ల అంజయ్య గుప్తా ఈగ ఆంజనేయులు ముదిరాజ్, మహంకాళి దేవాలయ చైర్మన్ తేల్కల మోహన్ రెడ్డి, గొరిగే ఐలయ్య,గుజ్జు భాస్కర్ ఎర్ర నరసింహ, లింగం పల్లి రామకృష్ణ సల్ల ప్రభాకర్ రెడ్డి సుంకు శేఖర్ రెడ్డి మంద మురళీకృష్ణరెడ్డి శాగా శేఖర్ శ్రీకాంత్ గౌడ్, గుమ్మడిల్లి కృష్ణ మీనంపల్లి అండలు మాశెట్టి రాఘవేంద్ర అలుగుల అనిల్ కుమార్ మహంకాళి రాజు ముదిరాజ్,పూజారి హనుమంతు అల్వాల్ భాస్కర్ వెంకటేష్ సెట్,మేనంపల్లి శ్రీశైలం మేనంపల్లి సురేష్,బింగి దశరథగౌడ్ మహంకాళి సాయిలు కుశంగల సతీష్ ముదిరాజ్, సత్యనారాయణ విజయ్ కుమార్,సతీష్ గౌడ్ నవీన్ గౌడ్,రంగుల శేఖర్,కావాలి రాము,స్వీట్ హౌస్ రాజు, గిరి ముదిరాజ్,కుమ్మరి సాయి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రెవెన్యూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్త తనిఖీలు



**నిజాంపేట,జూలై23(సూర్యరేఖ)** మండల పరిధిలోని నార్లపూర్ గ్రామ శివారులోని కోళ్ల దాన పరిశ్రమను వ్యవసాయ రెవిన్యూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్త తనికి నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ముఖ్యంగా ప్రభుత్వంకు వ్యవసాయానికి వాడాల్సినటువంటి యూరియాను ఇతర పరిశ్రమ అవసరాలకు వాడుతున్నారన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవిన్యూ మరియు పోలీసు వ్యవసాయ శాఖ అధికారులకు తనిఖీలు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. బుధవారం కోళ్ల దాన పరిశ్రమను సందర్శించడం జరిగింది.ఈ సంఘటనలో ఎలాంటి వ్యవసాయ సంబంధ యూరియా వాడటం లేదని,తనిఖీల్లో గుర్తించమన్నారు.అదేవిధంగా దానా తయారీలో మరియు వాడుతున్న పదార్థాల వివరాలన్నిటి సంచులపై ముద్రించాలని ఈ దానాలో వాడే పదార్థాలను తప్పనిసరిగా సమాచార పత్రాన్ని వాడుతున్నటువంటి కస్టమర్లకు అందించాలని ఆదేశించారు.వ్యవసాయ అవసరాల నిమిత్తం మాత్రమే యూరియాను వాడుకోవాలని,ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ గాని పరిశ్రమల అవసరాలకు వాడినట్టయితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,ఎస్ ఐ రాజేష్,రెవెన్యూ అధికారి రాజలింగం,పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల బంద్ సంపూర్ణం..




**నిజాంపేట,జూలై23(సూర్యరేఖ)** మండల వ్యాప్తంగా బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు బందుకు పిలుపునివ్వడంతో విద్యాసంస్థలు సంపూర్ణంగా మద్దతు తెలిపాయని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నవీన్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్ మెంట్స్ విడుదల చేయాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**ఎస్ఐ రాజేష్...**




**నిజాంపేట,జూలై23(సూర్యరేఖ)** మండల ప్రజలు ఈ కురుస్తున్న భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాజేష్,అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాబోయే రెండు మూడు రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో చెరువులు,కుంటల వద్దకు వెళ్లవద్దని, వరద ప్రవహించే రోడ్లను దాటవద్దని,ఎలక్ట్రిక్ స్తంభాలను తాకవద్దని తెలిపారు.లోతట్టు ప్రాంతాలలో మరియు పాడుబడిన ఇండ్లలో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలన్నారు.ఏదైనా అత్యవసర సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ లేదా డయాల్ 100 కి సమాచారం అందించాలని కోరారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన బిజెపి నాయకులు..



**నిజాంపేట,జూలై23(సూర్యరేఖ)**మండల కేంద్రంలో బుధవారం బిజెపి మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల సంబంధించిన కార్యాశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సీనియర్ నాయకులు సిద్ధ రాములు,జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని కోరారు.అనంతరం మెదక్ ఎంపీ రఘునందన్ రావు సహకారంతో సీఎంఆర్ఎఫ్ సంబంధించిన చెక్కులను సంఘపు నారాయణ,మంగలి ప్రశాంత్,కు పంపిణీ చేయడం జరిగింది.సీఎంఆర్ఎఫ్ సహకరించిన ఎంపీ రఘునందన్ రావు,కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రెటరీ నరేష్, ఉపాధ్యక్షులు సిద్ధరామిరెడ్డి,స్వామిగౌడ్,సీనియర్ నాయకులు శ్రీనివాస్, సంతోష్ గౌడ్,బూతు అధ్యక్షులు పోచయ్య,రమేష్ కుమార్,మహేష్,రవి లక్ష్మణ్,నవీన్,ప్రవీణ్,ప్రణయ్,బాబు,తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి,తాళ్లగురిజాల నూతన ఎస్సైగా రామకృష్ణ




**బెల్లంపల్లి,జులై23 (సూర్యరేఖ)**బెల్లంపల్లి మండలం తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్లో నూతన ఎస్ఐగా రామకృష్ణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్క పోలీస్ సిబ్బంది,ప్రజలు పూర్తి సహకారం అందించాలని సూచించారు. మండలాలలో తన పరిధిలో ఉన్న మండలాలలో సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని పూర్తిగా సహాయ సహకారాలు వారికి అందిస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు

# ముంపు ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించిన మల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్




**ఉప్పల్,జూలై 23(సూర్యరేఖ)** ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల ఇళ్ళలోకి నీరు వస్తున్న సమస్యలను మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారితో కలిసి బుధవారం కాలనీలలో పర్యటించారు.గ్రీన్ హిల్స్ కాలనీ ఫేస్-2 లో వర్షపు నీరు నిలవకుండా శాశ్వత పరిష్కారానికై కప్పర సాయికిరణ్ చోరవతో అధికారులు అధికారులు శాశ్వత పరిష్కారం చేశారు. పలు కాలనీ లో నిధులు మంజూరైన పనులను తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లుకు కాప్రా కమిషనర్ జగన్ ఆదేశాలిచ్చారు.ఈ సందర్భంగా కప్పరా సాయికిరణ్ గౌడ్ మాట్లాడుతూ...ముంపు ప్రాంతాలు ఉన్న కాలనీలో వర్షపు నీరు సక్రమంగా వెళ్లేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాప్రాఏసీపీ కృష్ణ మోహన్,డి.ఈ. రూప,ఏఈ.స్రవంతి,వాటర్ బోర్డు ఏఈ. శ్రీరాజ్ కాలనీ అధ్యక్షులు విజయ్ అల్తాఫ్,మురళి,కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఈ నెల 26 న మల్లాపూర్ లో బీఆర్ఎస్వీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు




**మాజీ మంత్రులు కేటీఆర్,హరీష్ రావు,ల అధ్యక్షతన**

**ఉప్పల్,జూలై 23 (సూర్యరేఖ)** ఈనెల 26వ తేదీన ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ డివిజన్ లో ఈ నెల 26వ తేదీ వివిఎన్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కేటీఆర్,హరీష్ రావు అధ్యక్షతన జరగనున్న శిక్షణ కార్యక్రమం జరగనుంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న విష ప్రచారాలను తిప్పికొట్టేందుకు అవసరమైన విషయాలను వీఆర్ఎస్ విద్యార్థి విభాగానికి కేటీఆర్, హరీష్ రావు,లు హాజరై వివరించనున్నారు.డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం సన్నాహక సమావేశం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి నిర్వహించారు.బీఆర్ఎస్ శిక్షణ తరగతులు జయప్రదమయ్యేందుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్, మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ అంజయ్య,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్,ప్రవీణ్ ముదిరాజ్,నాగేశ్వర్ రావు అరిటికాయల భాస్కర్, బేతాళ బాలరాజు పిల్లి నాగరాజు,బీఆర్ఎస్ నాయకులు జై కృష్ణ, సంపత్,దినేష్,అద్వైత్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యంతో సామాజిక ప్రయోజనం




**-తెలంగాణా సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.ఎన్.బాలాచారి**

**అనర్ఘ కవితానిధి దాశరథి -ఆచార్య పిల్లలమర్రి రాములు**

**అక్షరాన్ని అగ్నిధారగా మలచుకొన్న మహాకవి దాశరథి -ఆచార్య చింతకింది కాశీం**

**ఉప్పల్,జూలై23(సూర్యరేఖ)** మహాకవి దాశరథి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా తెలంగాణా సాహిత్య అకాడమీ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ఉప్పల్, తెలుగుశాఖ సంయుక్త ఆధ్వర్యంలో "అక్షర శరధి దాశరథి – దాశరథి సాహిత్య సమాలోచన" అనే అంశంపై ఒక రోజు జాతీయ సదస్సు ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది.ప్రారంభ సమావేశంలో ముఖ్యఅతిథిగా తెలంగాణా సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.నామోజు బాలాచారి విశిష్ట అతిథిగా కేంద్రీయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ తెలుగు శాఖాధ్యక్షులు డా.పిల్లలమర్రి రాములు,ఆత్మీయ అతిథిగా తెలంగాణా భాషా చైతన్య సమితి సంపాదకులు డా.వి.జయప్రకాష్,లు పాల్గొన్నారు. సాహిత్యం వల్ల కలిగే సామాజిక ప్రయోజనం విద్యార్థులకు చేరేలా రాష్ట్ర వ్యాప్తంగా సాహిత్య సదస్సులకు అండగా ఉండామని ముఖ్యఅతిథి తెలంగాణా సాహిత్య అకాడమీ కార్యదర్శి డా.ఎన్.బాలాచారి పేర్కొన్నారు.అనర్ఘ కవితానిధిగా దాశరథి అని ఆచార్య పిల్లలమర్రి రాములు పేర్కొన్నారు.ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా ప్రముఖ విమర్శకులు ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చింతకింది.కాశీం, డా.బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు,డా.ఎన్ రజిని,లు పాల్గొన్నారు. అక్షరాన్ని అగ్నిధారగా మలచుకొన్న మహాకవి దాశరథి అని కీర్తించారు.అక్షర శరధి దాశరథి పేరున జరుగుతున్న దాశరథి సాహిత్య సమాలోచన సదస్సులకు అధ్యక్షులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డా.ఎస్. రఘు హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం నుండి డా.బాశెట్టి లత,ప్రభుత్వ సిటీ కళాశాల నయాపూల్ నుండి డా.కోయి కోటేశ్వరరావు వ్యవహరించారు. పత్రసమర్పణ చేసిన ప్రముఖులలో డా.నాళేశ్వరం శంకరం, (తెలంగాణా రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు),డా.వి.శంకరయ్య (తెలంగాణా రచయితల సంఘం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), డా.తిరునగరి శరత్చంద్ర (కవి,దాశరథి సినిమా గీతాలపై పరిశోధకులు, నిజాం కళాశాల) కవులు రచయితలు,రెండు తెలుగు రాష్ట్రాల వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల తెలుగు అధ్యాపకులు,కవులు, రచయితలు,పరిశోధక విద్యార్థులు, సాహిత్య అభిమానులు ఉన్నారు.ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన మొట్ట మొదటి జాతీయ సదస్సులో సాహిత్య అభిమానులందరూ ఉత్సాహంగా పాల్గొని అక్షర శరధి దాశరథికి శతజయంతి నివాళులు అందించారు.అతి త్వరలో సదస్సులో సమర్పించబడిన వ్యాసాలతో ప్రత్యేక సంచిక ప్రచురించనున్నామని సంచాలకులు జల్దా విశ్వనాథ్ కుమార్ ప్రకటించారు.

## ఈనెల 26న ప్రకృతి వైద్యం.. ఆరోగ్య సదస్సు



**హైదరాబాద్,జూలై 23(సూర్యరేఖ)**ఈనెల 26న ప్రకృతి వైద్యం ఆరోగ్య సదస్సు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సిద్ధార్థ ప్రకృతి ఆరోగ్య కేంద్రం నిర్వాహకులు సయ్యద్ ఇమామ్, చింత రెడ్డి,వీరారెడ్డి,ఎం.నరసయ్య,లు తెలిపారు. బుధవారం వారు పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడుతూ. ప్రకృతి వైద్యాన్ని ప్రోత్సహించడానికి ఈ ఆరోగ్య సదస్సును ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.ఈ సదస్సుకు ప్రముఖ ప్రకృతి ప్రేమికుడు కవి జయరాజు,మోటివేటర్ దామోదర్,లతోపాటు ప్రముఖ ప్రకృతి డాక్టర్లు ఈ సదస్సుకు హాజరుకానున్నారని వారు వెల్లడించారు.అమీర్ పేట్ మెట్రో స్టేషన్ సమీపంలోని వాసవి ఎంపీఎం గ్రాండ్ బిల్డింగ్ లో గల గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ కార్యాలయంలో ఈ సదస్సు ఉన్నట్లు వారు తెలిపారు.ఈ సదస్సుకు ఆరోగ్యాభిలాషులందరూ హాజరుకావాలని వారు విజ్ఞప్తి చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి..

**నీలం చిన్న రాజులు**



**కామారెడ్డి,జూలై 23(సూర్యరేఖ)** స్థానిక సంస్థ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు పనిచేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అన్నారు బుధవారం బిచ్కుంద మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామాన వార్డ్ జనతా పార్టీ పోటీకి సిద్ధంగా ఉండాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు.బిచ్కుంద మండలంలోని మండల గ్రామ బూత్ స్థాయి కార్యకర్తలతో కార్యాశాల నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అరుణతార, భారతీయ జనతా పార్టీ బితుకుత మండల అధ్యక్షులు షెట్పల్లి విష్ణు,కామారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ రాము,స్థానిక సంస్థల ఎన్నికల మండల ప్రభరి అరుణ్ పటేల్,ఎన్నికల మండల కన్వీనర్ ధనూర్ విట్టల్,జనరల్ సెక్రెటరీ జాదవ్ పండరి, పుల్కల్,మజీద్ నగర్ తక్కడపల్లి చెట్లూరు రాజు, సీతారాంపల్లి,మాన్యాపూర్ రాజాపూర్ తోపాటు పలు గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిలకధారణ చేయండి,చేయించండి..

**గుర్రం శివశంకర్.**



**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 23 (సూర్యరేఖ)** అతిపురాతనమైన భారతీయ సంస్కృతిలో,తిలకధారణ అత్యంత ఉత్తమమైన ప్రాధాన్యత కలిగినదని భారతీయ జనతా పార్టీ అనుబంధ ఓబీసీ మోర్చా జియాగూడ డివిజన్ మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం శివశంకర్ తెలిపారు.ఈ సందర్భంగా గుర్రం శివశంకర్ మాట్లాడుతూ. తిలకధారణ భగవత్ పూజతో సమానమని వారి వారి ఆచారాలకు అనుగుణంగా,ఎన్నో రకాల తిలక ధారణలు చేయవచ్చు అన్నారు.తిలకం మహిళలకు ఎంతో శక్తిని తేజస్సును ముఖవర్చస్సును పెంచుతుందని సూచించారు.నుదుటిపై తిలకధారణ సౌభాగ్యవంతమై వారి భర్తలకు,కుటుంబానికి ఎంతో శక్తిని క్షేమాన్ని చేకూరుస్తుందని బోడి మొహాలతో,ర్యాంపు వాకులంటూ నడిచే మహిళా మోడల్సును తిలకంధరించని నటీమణుల అడ్వర్టైజ్మెంటులను పట్టించుకోకూడదని అన్నారు.భారతీయతను,సనాతన ధర్మాన్ని దెబ్బతీయాలని చూసే విదేశీ కంపెనీల చెత్త అడ్వర్టైజు మెంటులను పోకడలను అనుకరించకూడదని అన్నారు.ఆఫీసులో అయినా డ్యూటీలో అయినా స్కూలు కాలేజీలలో అయినా ఏర్పోర్టులలో రైల్వేస్టేషనులలో అయినా మార్కెటులలఅయినా తిలకధారణ చేయండి అదేమి సిగ్గు పడాల్సింది కాదన్నారు.ఇంగ్లీషు వారి పాలనలో తిలకధారణ తగ్గించారని మన ముంజేతికి రుద్రాక్ష మాలకట్టుకోండి దైవం మీ వెంట ఉంటదని దుర్జనుల దృష్టి మ పై పడదని,అవినీతి చేసే నేతలకంటే మీరే ఎన్నోరెట్లు బలవంతులు అవుతారు అని కోరారు.సత్యమేవజయతే అంటూ ధర్మమేటో విజయం అటువైపే ఉంటుందని గుర్రం శివశంకర్ జైహింద్ అన్నారు.

# రామంతాపూర్ లో ఇంటికి నిప్పు





**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పరమేశ్వర్ రెడ్డి**

**ఉప్పల్,జూలై 23 (సూర్యరేఖ)** రామంతాపూర్ లోని ఇందిరానగర్ కు చెందిన శ్రీనివాస్ ఇంటికి గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు.దీంతో ఇంట్లో ఉన్న రెండు ద్విచక్రవాహనాలు కాలి పోయాయి. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన.పరమేశ్వర్ రెడ్డి విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వెంటనే గుర్తించి నింధితులను అరెస్టు చేయాలన్నారు.బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ ఘటన జరిగినప్పుడు ఎవ్వరు ఇంట్లో లేకపోవడంతో ప్రమాదం తప్పిందని శ్రీనివాస్ కుటుంబ సభ్యులు వాపోయారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్,బుల్లెట్ అశోక్,కశ్మల్లా శంకర్ ఉపేందర్ రెడ్డి,భాస్కర్ సందీప్ అధినారాయణ షకీల్,సాయి,చోటు,బొట్టు రామ్ పాల్గొన్నారు.

## చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం ముందుకు రావడం స్ఫూర్తిదాయకం

**అభినందించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**కామారెడ్డి,జూలై23(సూర్యరేఖ)**కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్)ఆధ్వర్యంలో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం సంవత్సర కాలంలో 2306 యూనిట్ల రక్తాన్ని సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను బుధవారం కలెక్టరేట్ లో కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు,అధ్యక్షులు జమీల్ హైమద్,లు కలిసి ఇండియా బుక్ ఆఫ్ రికార్డును జిల్లా కలెక్టర్ ద్వారా అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు,జమీల్ హైమద్ లు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10,000 మంది చిన్నారులు తల సేమియా వ్యాధితో బాధపడుతున్నారని కామారెడ్డి జిల్లాలో 100 పైగా చిన్నారులు ఈ వ్యాధితో ఉన్నారని వారి ప్రాణాలను కాపాడడం కోసం మెగా రక్తదాన శిబిరాల నిర్వహించి దేశంలోనే తక్కువ సమయంలో ఎక్కువ యూనిట్ల రక్తాన్ని సేకరించినందుకు ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చోటు దక్కినందుకు జిల్లా కలెక్టర్ అభినందించడం జరిగిందని అన్నారు.భవిష్యత్తులో తల సేమియా చిన్నారుల కోసం మరిన్ని రక్తదాన శిబిరాలను నిర్వహిస్తామని అన్నారు ఇంతటి విజయాన్ని సాధించిన కామారెడ్డి రక్తదాతల సభ్యులు డాక్టర్ వేద ప్రకాష్,ఎర్రం చంద్రశేఖర్,గంప ప్రసాద్ వెంకటరమణ డాక్టర్ పట్ల అనిల్ కుమార్ లను అభినందించడం జరిగింది.ఈ విజయానికి రక్తదాతలకు మీడియా ప్రతినిధులకు సహకరించిన శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మొక్కల సంరక్షణ బాధ్యత అందరిదీ

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**కామారెడ్డి,జూలై 23(సూర్యరేఖ)** ప్రకృతిలో మొక్కల సంరక్షణ బాధ్యత అందరూ తీసుకోవాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీఆశీష్ సాంగ్వాన్ అన్నారు.బుధవారం దేవునిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి మొక్కల సంరక్షణ బాధ్యతను అన్ని శాఖల వాళ్ళు స్వీకరించాలని ఆయన కోరారు ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో సంభాషించారు.వారి సామర్థ్యాలను పరీక్షించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.విద్యార్థులతో గుణకారాల కృత్యాలను చేయించారు.ఉపాధ్యాయులు ఎఫ్ఎల్ఎన్,ఇతర విద్యాశాఖ కార్యక్రమాలను ఆన్లైన్లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. విద్యార్థులందరికీ పాఠ్యపుస్తకాలునోటు పుస్తకాలు యూనిఫారంలు అందాయా లేదా అన్న విషయం విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది అంటూ విద్యార్థులను కనుక్కున్నారు. పాఠశాల ప్రాంగణంలో వంటశాలను పరిశీలించి పరిశుభ్ర వాతావరణం లో విద్యార్థులకు ఆహారాన్ని అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీరాజు మున్సిపల్ కమిషనర్ రాజేంద ర్ రెడ్డి,మండల విద్యాధికారి ఎల్లయ్య, క్వాలిటీ కోఆర్డినేటర్ వేణుగోపాల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గంగా కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను అమలు పరచండి





**కేంద్రం సరఫరా చేసున్న ఎరువులు బ్లాక్ మార్కెట్ కాకుండా చర్యలు తీసుకోండి.**

**నాంపల్లి,హైద్రాబాద్,జూలై 23 (సూర్యరేఖ)** తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులను ఆదుకోవలసిన ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు పరచడం చేతకాక వారిని ఇబ్బందులకు గురిచేస్తుందని భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా ఆందోళనతో ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని కోరుతూ.. కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్,మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రాజురెడ్డి,ల బృందం మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు పలు వినతులతో కూడిన మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా నాంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చక ఇబ్బందులకు గురిచేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్రం సరఫరా చేస్తున్న ఎరువులు పక్కదారి పడుతున్నాయని ప్రభుత్వం రైతులకు ఎరువుల కొరత చూపుతుందన్నారు.రైతు బంధు పంట సహాయం సక్రమంగా అమలు కావడలేదన్నారు. ప్రభుత్వం ఎరువుల బ్లాక్ మార్కెట్ అరికట్టి రైతులకు ఎరువులను సక్రమంగా సరఫరా చెయ్యాలని రైతు బంధు పంట సహాయం సక్రమంగా అమలు జరిగేలా చూడాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు మెమోరాండం సమర్పించిన కిసాన్ మోర్చా నాయకులు విక్రమ్ రెడ్డి, శ్రీనివాస్ తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పోచమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి పీజేటీఎస్ఏయూ వర్సిటీ వీసీకి ఆహ్వానం..



**రాజేంద్రనగర్,జులై23(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ బంగారు పోచమ్మ దేవాలయంలో నిర్వహించబోయే అన్నదాన కార్యక్రమానికి హాజరు కావాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ ఆల్దాస్ జానయ్య,రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్,లను నిర్వాహకులు ఆహ్వానించారు.ఈ మేరకు బుధవారం వీసీ, రిజిస్ట్రార్‌లను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి ఆహ్వానించారు. బోనాల పండుగ జరుపుకోడానికి సహకరించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఆహ్వానించిన వారిలో గోల్కొండ రాజు కుమార్ ఎడ్లకాడి సూర్యం బిఆర్.సుమన్ ఎడ్లకాడి చంద్ర శేఖర్ కవ్వగూడెం జనార్ధన్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు కాస్మొటిక్ ఛార్జీలను చెల్లించాలి...

**-నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి...**




**కొల్చారం,జులై23(సూర్య రేఖ):** హాస్టల్ లోని విద్యార్థులకు తక్షణమే కాస్మొటిక్ ఛార్జీలను చెల్లించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ప్రభుత్వ అడ్వైజరీ కమిటి సమావేశాన్ని ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మెను ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని వార్డెన్లకు సూచించారు.హాస్టల్ లోని విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉంటేనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరే అవకాశం ఉందని అన్నారు.అలాగే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కనీస వసతులను ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమావేశంలో కొన్ని హాస్టల్ లకు సంబంధించి డ్రైనేజీ,కాంపౌండ్ వాల్స్ సమస్యలు తన దృష్టికి వచ్చిన సందర్భంగా త్వరలో దశలవారిగా వాటిని పరిష్కరిస్తామన్నారు.పదవ తరగతి విద్యార్థుల తరగతుల బోధన పైన ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.వసతి గృహాలలో ఇంకేమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసురావాలన్నారు.ఈ కార్యక్రమంలో డీటీడీఓ నీలిమ,మెదక్ ఏబీ సబ్ డీఏవో గంగ కిషన్ సంగారెడ్డి ఏబీ సబ్ డీఈఓ జ్యోతి,ఎంఈఓ తారా సింగ్,బుచ్చా నాయక్ ఏఎస్ఈడీ లింగేశ్వర్ లు పాల్గొన్నారు.

## నేడు గోల్కొండ మహంకాళి అమ్మవారి ఆషాఢమాసం బోనాల చివరి పూజ

**భక్తులు భారీగా తరలిరండి**

**చైర్మన్ చంటిబాబు**



**నాంపల్లి,జూలై23 (సూర్యరేఖ)**గోల్కొండ కోట కొండ శిఖరంలో వెలసిన మహిమాన్విత జగదాంబ మహంకాళీ ఎల్లమ్మతల్లికి ఆలయంలో భక్తి శ్రద్ధలతో పూజారి సర్వేష్ పంతులు చేతుల మీదుగా ఆచార వ్యవహారాలతో 8 పూజలు భక్తుల బోనాల సమర్పణ ఘనంగా నిర్వహించామని ఆలయ కమిటీ చైర్మన్ కోంటేపూడి చంటిబాబు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చంటిబాబు మాట్లాడుతూ..మహిమాన్విత జగదాంబ మహంకాళీ ఎల్లమ్మ తల్లికి 8 పూజలు,బోనాలను ఘనంగా జరిగేందుకు సహకరించిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని చంటి బాబు తెలిపారు.అలాగే గోల్కొండ కోట జగదంబ మహంకాళి దేవాలయంలోని అమ్మవారి ఆషాఢమాసం చివరి రోజు,చివరి 9వ రోజు జూలై 24న గురువారం నిర్వహించడం జరుగుతోందని,కుంభహారతితో 2025 బోనాల జాతర ముగుస్తుందని భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గోల్కొండ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ కోంటేపూడి చంటిబాబు కోరారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ పాలక వర్గ సభ్యులు ఆకుల చంద్ర శేఖర్,నాగులపల్లి శ్రీకాంత్, సంతోష్ గౌడ్,ప్రదీప్ కుమార్,యాదగిరి,డి.అనిత తదితరులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 24 జూలై 2025

# పట్టు కోసం ప్రయత్నాలు..

## బీఆర్ఎస్ లో ఆసక్తికరంగా మారిన నేతల పర్యటనలు..
## మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,నాయకుడు కంటరెడ్డి తిరుపతి రెడ్డి,ల పర్యటనలు..
## అయోమయంలో పడుతున్న కార్యకర్తలు..





**రామాయంపేట,జూలై 23 (సూర్యరేఖ)**మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీ ఆర్ఎస్ కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి,జిల్లా నాయకుడు కాంటారెడ్డి తిరుపతిరెడ్డి వేరువేరుగా కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయాలు అందించడంలో విడివిడిగా ఇవ్వడం జరుగుతుంది.దీంతో ఇద్దరు మధ్య వర్గ పోరు నడుస్తుందని,ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పార్టీ అధిష్టానం ఏదైనా కార్యక్రమానికి పిలుపు నిస్తే ఆ కార్యక్రమాన్ని సైతం విడివిడిగా చేస్తున్నారు.తప్ప కలిసి ఇక్కడకూడా చేయకపోవడం జరుగుతుంది.దీంతో కార్యకర్తలు కూడా తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. నియోజకవర్గంలో ప్రజల్లో పట్టు కోసం ఎవరికి వారు తమదైన శైలిలో గ్రౌండ్ వర్క్ తయారు చేసుకుంటున్నారు. కార్యకర్తలను కూడా పార్టీతో పాటు తమకు అనుకూలంగా ఉంచుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా బీ ఆర్ఎస్ కార్యకర్తలు సోషల్ మీడియాలో కాంగ్రెస్ పార్టీ,స్థానిక ఎమ్మెల్యేపై పోస్టులు పెడితే వారిపై కేసులు కూడా నమోదు అయ్యాయి. ఈ సంఘటనలో కూడా వీరిద్దరూ విడివిడిగా కార్యకర్తలను పరామర్శించారు.తప్ప తాము అండగా ఉంటామని ఉమ్మడిగా చెప్పిన సంఘటనలు.ఒకవేళ ఇద్దరు కలిసి కార్యకర్తలకు అండగా ఉన్నామని,చెప్తే కార్యకర్తలకు ధైర్యం ఉండడంతో పాటు పార్టీలో వర్గ పోరు లేదని భావన ఉండేది. నియోజకవర్గాల పునర్విభజన అంశం తెరపైకి వచ్చినప్పటినుండి ఇద్దరు తమ క్యాడర్ను పెంచుకోవడంలో దూకుడు పెంచారు.దీంతో కార్యకర్తలు కూడా కొంతమంది రెండు వర్గాలుగా తయారవుతున్న పరిస్థితి కనబడుతోంది.మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అందరూ కార్యకర్తలను కలుపుకొని వెళ్తుంటే తిరుపతిరెడ్డి మాత్రం కొంతమంది కార్యకర్తలని కలిసి కార్యక్రమాలు చేస్తూ వెళ్తున్నాడని కొందరు కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.సీనియర్లను పట్టించుకోకుండా తనకు అనుకూలంగా ఉన్న వారిని మాత్రమే పిలిపించుకొని మాట్లాడుతున్నాడని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో మంచి పట్టున్న మెదక్ నియోజకవర్గం వర్గ పోరు నడుస్తుందని ఇటీవల అధిష్టానం సైతం ఇరువురిని పిలిపించుకొని అడిగినట్లు తెలిసింది.

# బెల్లంపల్లి పట్టణ సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించిన కమ్యూనిస్టులు

### పట్టణ సమస్యలపై కమ్యూనిస్టుల వినతి పత్రం..



**బెల్లంపల్లి,జులై23(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో మున్సిపల్ కమిషనర్ కి పట్టణ సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి మాట్లాడుతూ...పట్టణంలోని అన్ని వార్డులలో కలుషిత మురికి నీరు కలిసిన నీటిని మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్నారు. అట్టి నీటినీ ప్రజలు వాడడం ద్వారా ప్రజల ఆరోగ్యం చెడిపోయి వ్యాధిగ్రస్తులైతున్నారు.కావున స్వచ్ఛమైన నీరును పట్టణ ప్రజలకు అందించవలెను,ప్రజలు రోగాల బారిన పడకుండా కాపాడగలరు. పట్టణంలోని అన్ని వార్డులలో దోమల బెడద ఎక్కువగా ఉన్నది.దోమల బెడద నివారణకు దోమల మందును స్ప్రే (పోగింగ్) చేయించగలరు.అన్ని వార్డులలో డ్రైనేజీలు క్లీన్ చేయడం లేదు.వెంటనే డ్రైనేజీలు క్లీన్ చేయించగలరు.సింగరేణి ఏరియా హాస్పిటల్ నుండి కన్నాల బస్తి ఫ్లైఓవర్ వరకు మెయిన్ రోడ్డు గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ అసౌకర్యాన్ని తొలగిస్తూ రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేపట్టగలరు.పైన పేర్కొనబడిన సమస్యల గురించి ఇంతకుముందు మీకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.దానిమీద మీరు ఎటువంటి చర్యలు తీసుకోలేదు.ఇప్పుడైనా స్పందించి పైన సమస్యలు వెంటనే పరిష్కరించగలరని విశ్వసించుచున్నాము. ఈ సమస్యలు పరిష్కరించని పక్షంలో మునిసిపల్ ఆఫీసు ముందు భారత కమ్యూనిస్టు పార్టీ బెల్లంపల్లి పట్టణ సమితి ఆధ్వర్యంలో ఆందోళన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బొల్లం పూర్ణిమ రాష్ట్ర సమితి సభ్యురాలు,చిప్ప నరసయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు,బొల్లం తిలక్ అంబేద్కర్ పట్టణ సహాయ కార్యదర్శి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాంతులు విరోచనాలతో ఇద్దరు మృతి..





**కామారెడ్డి,జూలై 23(సూర్యరేఖ)**కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం తాడ్వాయి మండలం దేమి కలాం గ్రామంలో విషాదం అలుముకుంది. వాంతులు విరోచనాలతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా పదుల సంఖ్యలో గ్రామస్తులు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ ఘటన గ్రామంలో తీవ్ర ఆందోళనకు గురిచేసింది.వివరాల్లోకి వెళితే దేమికలం గ్రామానికి చెందిన 60 సంవత్సరాలు గల కొన్నింటి చిన్న భూమయ్య 32 సంవత్సరాల మెట్టు స్వామి తీవ్ర విరోచనాలతో మృతి చెందారని గ్రామస్తులు తెలిపారు.గత నాలుగు రోజులుగా గ్రామస్తులు విరోచనాలు వాంతులతో బాధపడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.పరిస్థితి విషమించడంతో పలువురు ప్రభుత్వ,ప్రైవేటు ఆసుపత్రులకు చేరినట్లు గ్రామస్తులు తెలిపారు.అయితే ప్రస్తుతం పదిమందికి పైగా చికిత్స పొందుతున్నారని సమాచారం దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గ్రామ ప్రజలు అశ్వసతకు గురికావడానికి కాలుష్త నీరా లేక మరి ఏమైనా ఉంటుందా అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని తాగునీటి సరఫరాలో కాలుసీతమైన నీటిని తాగడంతో ఈ విరోచనాలు అవుతున్నా యా లేదా ఇతర ఆహార పదార్థాల ద్వారా ఇన్ఫెక్షన్స్ సోకి విరోచనాలు వాంతులు అవుతున్నాయి అనేది మాత్రం తెలియక గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.విరోచనాల బారిన పడుతున్నది ఎవరికి అంతుచిక్కడం లేదు. ఆరోగ్యశాఖ అధికారులు,స్థానిక పంచాయతీ సిబ్బంది గ్రామానికి చేరుకొని పరిస్థితిని సమీక్షిస్తున్నారు.గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి బాధితులకు తక్షణ వైద్యం సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.అలాగే ఈ వర్షాకాలంలో తాగునీటి శుద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని,భవిష్యత్తులో ఎలాంటి ఘటనలు పునాపత్రుతం కాకుండా చూడాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## దర్గా దర్శనం కోసం మెదక్ డిపో నుంచి ప్రత్యేక బస్సు సౌకర్యం...

- ముస్లిం సమాజం కోసం...
- మెదక్ డిపో మేనేజర్ సురేఖ...



**కొల్చారం,జులై23(సూర్య రేఖ):**ముస్లిం సమాజం కోసం మెదక్ డిపో నుంచి ప్రత్యేక బస్సును ఏర్పాటు చేయుచున్నామని మెదక్ డిపో మేనేజర్ సురేఖ తెలిపారు.ఆగస్టు 14 న రెహమాతాబాద్,నెల్లూరు,కడప దర్గా దర్శనం కోసం మెదక్ డిపో నుండి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.టూర్ వెళ్లాలి అనుకునేవారు,సంప్రదించాల్సిన వారు డిపో మేనేజర్ సురేఖ తెలిపారు.

## ఆగస్టు 27న గణేశ్ ఉత్సవాలు ప్రారంభం..

గణేశ్ విగ్రహాలు అన్యమతస్థుల వద్ద కొనుగోలు చేయవద్దు-దేవిశంకర్



**నాంపల్లి,జూలై23 (సూర్యరేఖ):** భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆగస్టు 27న గణేశ్ ఉత్సవాలు ప్రారంభమవుతా యని పేర్కొన్నారని భారతీయ జనతా పార్టీ డైనమిక్ లీడర్,గుడిమల్కాపూర్ డివిజన్ మాజీ అద్యక్షులు దేవిశంకర్ ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ డివిజన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో దేవిశంకర్ మాట్లాడుతూ..ఆగస్టు 27న గణేశ్ ఉత్సవాలు ప్రారంభమవుతాయని సెప్టెంబర్ 6న గణేశ్ నిమజ్జనోత్సవం ఉంటుందన్నారు.గణేశ్ విగ్రహాల విక్రయాల్లో అన్యమతస్థులు దళారులుగా మారుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గణేశ్ విగ్రహాలు అన్యమతస్థుల వద్ద కొనుగోలు చేయవద్దని సూచించారు.హిందువులు అప్రమత్తంగా ఉంటూ గణేశ్ ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.గణేశ్ ఉత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఎస్సైని సన్మానించిన మండలంలోని ప్రజలు





**అందోల్,జులై23(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా విధులు నిర్వహించిన నారాయణ ముదిరాజ్ జరసంఘం మండలంకు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా సిరూర్ గ్రామ ముదిరాజ్,శివకుమార్ తెలంగాణ రాష్ట్ర యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు శేఖర్ ముదిరాజ్,రాయికోడు మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రాజు ముదిరాజ్,పత్రిక విలేకర్లు ఈనాడు గోపాల్,నమస్తే తెలంగాణ పెంటయ్య,జంగి కె జగదీశ్వర్,అలాగే వందల సంఖ్యలో అభిమానులు,ప్రజలు భారీ సంఖ్యలో వచ్చి ఘనంగా సన్మానించి ఆలింగనం చేసుకొని ఆ దేవుడు నారాయణను ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా చూడాలని వేడుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల యువజన సంఘాల నాయకులు అభిమానులు ప్రజలు,పెద్దలు,రాజకీయ నాయకులు ఘనంగా కులమతాలకు అతీతంగా ఘనంగా సన్మానించారు.

సూర్య

గురువారం 24 జూలై 2025

# బైతిభవన్ లో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యాలయం ప్రారంభం







**రాజేంద్రనగర్,జులై23(సూర్యరేఖ)** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యాలయం సిద్దంబర్ బజార్ లోని బైతిభవన్ లో ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ అసెంబ్లీ గణేష్ ఉత్సవ సమితి కన్వీనర్ వై శ్రీధర్ గణేష్ సమితి భాగ్యనగర్ అధ్యక్షులు రాఘవరెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ...భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఏర్పాటై 46 సంవత్సరాలు కావొస్తుందని 1980లో లోకమాన్య బాలగంగాధర్ తిలక్ మహారాష్ట్ర పూనా నగరంలో మొట్టమొదటిసారిగా జాతి సమగ్రతకు సామూహిక గణేష్ నిమజ్జనం పండుగ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్వతంత్ర సమరయోధుడు బాల గంగాధర్ తిలక్ పుట్టినరోజు సందర్భంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బయతిభవన్లో పూజా కార్యక్రమం నిర్వహించి ప్రతి సంవత్సరం లాగానే ఎంతో సంప్రదాయంగా శోభాయమానంగా అంగరంగ వైభవంగా వినాయక చవితి పండుగ నిర్వహించబోతున్నామని,ఆగస్టు 27న వినాయక చవితి సెప్టెంబర్ 6 తేదీన అనంత చతుర్దశి నిమజ్జనం వరకు ఎంతో క్రమశిక్షణతో మండపాల నిర్వాహకులు నిర్వహించాలని కోరారు.గత సంవత్సరం లక్ష 46 వేల విగ్రహాలు నిమజ్జనం కావడం జరిగిందన్నారు.ఈ సంవత్సరం మరింత ఎక్కువ ఉత్సాహంగా నిర్వాహకులు ఉన్నారన్నారు. అంతే కాకుండా భాగ్యనగరం నిజాం సర్కార్ నుంచి విముక్తి చేయబడిన మహానుభావుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి ఉత్సవాలు వేడుకలు సందర్భంగా భాగ్యనగర్ లో మరింత ఐక్యత సోదరభావంతో కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. రాష్ట్రీయ స్వయంసేవక సంఘం ఏర్పడి 100 సంవత్సరాలు కావస్తున్నా సందర్భంగా శతాబ్ది ఉత్సవాలు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటున్నారన్నారు.అందులో భాగంగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి గణేష్ మండపాలు సాంప్రదాయబద్ధంగా ధర్మాన్ని చాటి చెప్పే విధంగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమానికి అధికారులు అన్ని డిపార్ట్మెంట్ల నుంచి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## ఇందిరాగాంధీ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ నూతన పాలకవర్గానికి సన్మానం.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్లాట్ యజమాని శీలం జగన్మోహన్ రెడ్డి**





**రాజేంద్రనగర్,జులై23(సూర్యరేఖ)** ఇందిరాగాంధీ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ నూతన పాలకవర్గం అభివృద్ధిపై దృష్టి పెట్టాలని స్థానిక ప్లాట్ యజమాని శీలం జగన్మోహన్ రెడ్డి అన్నారు.ఇందిరాగాంధీ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లిమిటెడ్ పాలకవర్గం నూతన అధ్యక్షునిగా సంకూరి జయప్రకాష్ ఉపాధ్యక్షులుగా కె.ఎల్లప్ప కార్యదర్శిగా మల్లెల శ్రీనివాస్ రెడ్డి కోశాధికారిగా బి.ఫణి కుమార్ పాలకవర్గ సభ్యులుగా వి.లలిత జి.సురేఖ,వి.రమేశ్,బి.శ్రీనివాస్ గౌడ్,ఎం.ప్రభాకర్ రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శీలం జగన్మోహన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన వారిని సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ. పాలకవర్గం అభివృద్ధిపై దృష్టి పెట్టి మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు.

# బీఆర్ఎస్ హయాంలోనే లక్షేటిపేట అభివృద్ధి





**మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

**లక్షేటిపేట,జులై23(సూర్య రేఖ) :** బిఆర్ఎస్ ప్రభుత్వంలోని తన హయాంలో లక్షెటిపేటలో అభివృద్ధి జరిగిందని మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు.గురువారం పట్టణంలో నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని సందర్శించి ఆయన విలేకరులతో మాట్లాడారు.తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు లక్షెటిపేటలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలని కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి 2023లో ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా రూ.8.5 కోట్ల నిధులతో అప్పటి ప్రభుత్వ ఆరోగ్య శాఖమంత్రి హరీష్ రావు చేతుల మీదుగా శంకుస్థాపన చేశామని ఆయన తెలిపారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో శంకుస్థాపనలు చేసిన శిలాపాలకాలను తొలగించడం అన్యాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.దీనికి పూర్తిగా సంబంధిత జిల్లా అధికారుల బాధ్యతని ఆయన అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ శిలాఫలకాలను ప్రజల మధ్య మళ్లీ పెట్టి ప్రారంభిస్తామని తెలిపారు.మంచిర్యాల నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు తాను స్వీకారం చుట్టానని ఆయన పేర్కొన్నారు.ఎక్కడైతే అభివృద్ధి శిలాఫలకాలు ఉన్నాయో అక్కడి తీపించడం అది పద్ధతి కాదని ఆయన అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మాస్ కాంతయ్య, వైఎస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చుంచు చిన్నయ్య పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్ మాజీ డిసిఎంఎస్ చైర్మన్ తిప్పని లింగన్న,కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతి సుమాన్ చంద్ సుధాకర్ గంగాధర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సంక్షేమమే బిఎంఎస్ లక్ష్యం

**ఏపిఎల్ అపోలో ప్రధాన కార్యదర్శి కుల్ల నరసింహులు**

**వడియారం అపోలో ట్యూబ్స్ దగ్గర జెండా ఆవిష్కరణ**





**చేగుంట,జులై23(సూర్య రేఖ) :**బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేగుంట మండలంలోని వడియారంలో ఉన్న ఏపిఎల్ అపోలో ట్యూబ్స్ పరిశ్రమంలో బిఎంఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..బీఎంస్ స్థాపించి 70 సంవత్సరాలలో అడుగుపెట్టిందని హర్షం వ్యక్తం చేశారు.దేశంలో కార్మిక సంఘాల్లో మొదటి స్థానం గుర్తింపు పొంది దేశవ్యాప్తంగా సంఘటిత,అసంఘటిత కార్మికులకు భారతీయ మజ్దూర్ సంఘ్ ద్వారానే పూర్తిస్థాయి సేవలను కార్మికులకు అందిస్తున్నామని కొన్ని కార్మిక సంఘాల పేరుతో సొంత స్వలాభాల కోసం పాకులాడుతున్నారు తప్ప కార్మికులకు చేసింది ఏమి లేదని ఎద్దేవా చేశారు.మండలంలో అసంఘటిత కార్మికులకు పూర్తి సేవలు అందించాలని జిల్లా అధ్యక్ష,కార్యదర్శులకు సూచించారు. తెలంగాణ కార్మికులకు కనీస వేతనాలు సవరించకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం సిగ్గుచేటని విమర్శించారు.వెంటనే ప్రభుత్వం కార్మిక రంగంకు సంబంధించిన మొత్తం 62 జీవోలను వెంటనే సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దశాబ్దం నాటి కనీస వేతనాలతో కార్మికులు దుర్భర పరిస్థితిలో ఎదుర్కుంటూ ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాభివృద్ధికి వెన్నెముకైన కార్మికుల సంక్షేమాన్ని ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వలు పూర్తిగా విశ్వరించిరని విమర్శించారు.దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతున్నా కార్మిక చట్టాలు పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదు.కనీస వేతనలు,ఈయస్ఐ,పీఎఫ్ చట్టాలు కార్మికులకు అందని ద్రాక్షల మిగిలాయని ఆవేదన వక్యం చేశారు.భారతీయ మజ్దారీర్ సంఘ్ కార్మిక సంక్షేమం దెయ్యంగా కార్మిక హక్కుల కోసం నిరంతరం ప్రభుత్వాలపై పోరాటలు ఆగవని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రదీప్ కుమార్,మెదక్ జిల్లా అధ్యక్షులు వడ్ల నర్సింలు సంగారెడ్డి జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ రామకృష్ణ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్,నవీన్ యాదవ్ శ్రీనివాస్,చవాన్ సురేష్ సునీల్ పాస్వాన్,పెద్ద కృష్ణ,కుమార్,కార్మికులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ షాపులు,కోళ్ల పరిశ్రమను ఆకస్మిక తనిఖీలు చేసిన అధికారులు






**-వ్యవసాయ,రెవెన్యూ,పోలీసు శాఖ ఆధ్వర్యంలో సంయుక్త తనిఖీలు..**

**కొల్చారం,జులై23(సూర్య రేఖ):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆదేశాల మేరకు బుధవారం కొల్చారం పరిధిలోని కోళ్ల దాన పరిశ్రమను ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.ముఖ్యంగా వ్యవసాయానికి వాడాల్సిన యూరియాను పరిశ్రమలకు వాడుతున్నారన్న ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ,వ్యవసాయ,పోలీసు శాఖ అధికారులు బుధవారం కొల్చారం మండలంలోని పోతం శెట్టిపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మి పౌల్ట్రీ ఫామ్ కోళ్ల దాన పరిశ్రమను,ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు.ఈ ఘటనలో ఎలాంటి వ్యవసాయానికి సంబంధించిన యూరియాను వాడటం లేదని గుర్తించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. వ్యవసాయ అవసరాల నిమిత్తం మాత్రమే యూరియాను వాడుకోవాలని తెలిపారు.ఎవరైనా వ్యవసాయానికి వాడవలసిన యూరియాను బ్లాక్ మార్కెటింగ్ కానీ,పరిశ్రమల అవసరాలకు వాడినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు. గంగాదాన తయారీలో వాడుతున్న పదార్థాల వివరాలన్నీ సంచులపై ముద్రించాలని ఈ దానాలో వాడే పదార్థాలని తప్పనిసరిగా సమాచార పత్రాన్ని వాడుతున్న కస్టమర్లకు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాస చారి,వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి,ఎస్సై మొహమ్మద్ గౌస్ లు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి

**సంక్షేమ అభివృద్ధి కేసీఆర్ కే సాధ్యం**

**అందోల్,జులై23(సూర్య రేఖ) :** బిఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని,కల్లబొల్లి మాటలు అనడం సరైంది కాదు,సంక్షేమ అభివృద్ధి కేసీఆర్ కే సాధ్యమని బిఆర్ఎస్ హాయంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని కాంగ్రెస్ నాయకులు కల్లబొల్లి మాటలు అనడం సరైంది కాదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు చేవెళ్ల విట్టల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మాట్లాడుతూ..నాగ్వార్ న చౌరస్తా నుంచి మాటూరు ఎక్స్ రోడ్ వరకు రూ.4.5 కోట్లు బీటీ రోడ్డు పనులు చేయడం జరిగింద న్నారు.నల్లంపల్లి చౌరస్తానని చెప్పి పీపడ్ పల్లి వరకు బీటి రోడ్డుకు రూ.2.4 నిధులతో రోడ్డు పనులు చేయడం జరిగిందన్నారు.బ్రిడ్జి నిర్మాణానికి రూ.3.2 కోట్ల మంజూరు చేయడం జరిగిందన్నారు. మహాబత్పూర్ గ్రామం నుండి పాంపాడు వరకు రూ.1.35 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మామిడి పల్లి చౌరస్తా నుంచి మామిడిపల్లి గ్రామం వరకు రూ.54 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. శంషాబాద్ చౌరస్తా నుంచి ఉలిగెర గ్రామం వరకు రూ.1.25 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.పీపడ్ పల్లి నుంచి రామోజీపల్లి వరకు రూ.1.5 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. జంబ్గీ చౌరస్తా నుండి జంబ్గీ గ్రామం వరకు



రూ.1.25 కోట్ల వరకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాయికోడు గ్రామం నుంచి మాదాపూర్ వరకు రూ.35 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.మగ్వార్ బ్రిడ్జికి రూ.3.12 కోట్ల నిధులతో బ్రిడ్జి పనులు చేశామన్నారు.సింగీతం నుంచి మొరాటిగా వరకు రూ.5.11 కోట్లతో బీటీ రోడ్డు పనులు చేయడం జరిగిందన్నారు. రాయిపల్లి బ్రిడ్జికి రూ.1.5 కోట్లపై నిధులతో పనులు చేయడం జరిగిందన్నారు.మండల కేంద్రంలోని మార్కెట్ యార్లకు రూ. కోట్లపై నిధులతో పనులు చేయడం జరిగిందన్నారు.ప్రతి గ్రామానికి సిసి రోడ్లు కమ్యూనిటీ భవనాలు గ్రామ పంచాయితీకి ట్రాక్టరు గ్రామాల్లో పల్లె ప్రకృతివనాలు మండలంలోని ఏడు సెక్టార్లకు రైతుబంధులకు గాను ఒక్కొక్క రైతు వేదిక రూ.22 లక్షలతో నిధులతో రైతు వేదిక నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా నల్ల కలెక్షన్ ఇప్పించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలోని పాఠశాలకు మన ఊరు మనబడి కింద నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.హాస్టల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు.ప్రతి గ్రామానికి వైకుంఠధామం కింద రూ.పది లక్షల నిధులు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు.డంప్ యార్డుకు రూ.రెండు లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.సీఎం ప్రత్యేక నిధుల కింద ఎస్ డిఎఫ్ ద్వారా ప్రతి గ్రామానికి రూ.20 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.గడచిన పది సంవత్సరాలలో బిఎస్ఎస్ సాయంలో మండలం అభివృద్ధి జరగలేదని,కాంగ్రెస్ పార్టీ నాయకులు అనడం సరైంది కాదని ఆయన అన్నారు.బీఆర్ఎస్ పార్టీలో అధికారంలో ఉన్నప్పుడు జరిగిన పనులకు మళ్లీ రినువలు చేసి ఇప్పటివరకు పనులు చేయకుండా చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు.మంజూరైన రోడ్లకు ఇప్పటి వరకు పనులు పూర్తి చేయక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.అభివృద్ధి అంటేనే కేసీఆర్ అంటే అభివృద్ధిని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీవరం వైస్ చైర్మన్ తుకారం,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శంకర్,మాజీ కోఆప్షన్ నెంబర్ ఆబెద్ అల్లి,మాజీ ఎంపీటీసీ నిరంజన్,మాజీ సర్పంచ్ కిష్టారెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు అశోక్ నాయకులు రాములు సంగమేశ్వర్ రాజు సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి





**నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలి..**
**సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి..**
**సమీక్ష సమావేశంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,జులై23(సూర్యరేఖ)**ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని,నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి.ప్రకాష్ గౌడ్ ఆయన క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ,జలమండలి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...వర్షాకాలంలో తలెత్తే డ్రైనేజీ సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ఎక్కడైనా డ్రైనేజీ బ్లాక్ అయినా,ఓవర్‌ఫ్లో అయినా వాటిని తక్షణమే పరిష్కరించాలని సూచించారు. అధికారులు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు.స్థానిక ప్రజా ప్రతినిధుతో సమన్వయం చేసుకుంటూ సహాయ కార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. అవసరం అయితే తప్ప ప్రజలు బయటక వెళ్లొద్దన్నారు. అంతేకాకుండా,వివిధ అభివృద్ధి పనులలో పెండింగ్‌లో ఉన్న వర్క్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.వర్షాకాలంలో ప్రజల ఆరోగ్యం భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అందుకు తగ్గట్టుగా ముందస్తు చర్యలు తీసుకోవా లని అధికారులకు దిశానిర్దేశం చేశారు. స్థానికం గా నెలకొన్న సమస్యలపై ఆయా శాఖల అధికారు లతో మాట్లాడి పరిష్కరించేలా చర్యలు తీసుకుంట ానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో జీహెచ్



ఎంసీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికిర ణ్ జలమండలి రాజేంద్రనగర్ మేనేజర్ లక్ష్మి జీహె చ్ఎంసీ ఈఈ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమిస్తే కూల్చివేతలు తప్పవు :

**చెరువులను ఆక్రమిస్తే కఠిన చర్యలు..**
**చెరువులు,నాళాలు ఆక్రమిస్తే కూల్చివేస్తాం..**
**శివరాంపల్లి ఊర చెరువు ఆక్రమణపై సందర్శించిన హైడ్రాక్ కమిషనర్ రంగనాథ్**



**రాజేంద్రనగర్,జూలై 23(సూర్యరేఖ)** చెరువులు,నాళాలు ఆక్రమిస్తే భవిష్యత్తులో భూగర్భ జలాలకు ఇబ్బందులు ఏర్పడడంతోపాటు వరదలు వచ్చినప్పుడు ముంపునకు గురై ప్రజలు ఇబ్బందులకు గురవుతారని అట్లాంటి నిర్మాణాలను తొలగిస్తామని హైడ్రాక్ కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు.బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ ఆరాంఘర్ చౌరస్తా శివరాంపల్లి ఊర చెరువు వద్ద హైడ్రా కమిషనర్ రంగనాథ్,ట్రాఫిక్ పోలీస్ అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా హైడ్రాక్ కమిషనర్ శివరాంపల్లి ఊర చెరువులో గల ఎఫ్ టిఎల్ లో నిర్మించిన నిర్మాణాలను ఆరా తీశారు.ఎంఐఎం నాయకులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు చెరువుల ఆక్రమణపై వివరించారు.ఎఫ్ టిఎల్ పరిధిలో నిర్మించడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతాయని ప్రజలు అలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని సూచించారు.చెరువులు,కుంటలను ఆక్రమిస్తే ఎవరైనా వ్యక్తులైనా ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. చెరువులు నాలాలు,కుంటలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలను కూల్చడమే హైడ్రా పని అన్నారు.అవి ప్రజల ఆస్తులేనని ఆయన అన్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.

## అనిల్ అంబానీ 'ఫ్రాడ్'



రిలయన్స్ కమ్యూనికేషన్స్ ప్రమోటర్ అనిల్ అంబానీపై మోసగాడు (ఫ్రాడ్)గా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ముద్ర వేసింది. ఈ విషయంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి ఫిర్యాదు చేయడానికి ఎస్బీఐ సన్నద్ధం అవుతోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. జూన్ 13న అనిల్ అంబానీని ఫ్రాడ్‌గా గుర్తించిందని మంత్రి లోకసభకు తెలిపారు. ఇదే విషయాన్ని జూన్ 24న ఆర్‌బిఐకి నివేదించిందన్నారు. దీనిపై సీబీఐ వద్ద కేసు దాఖలు చేసే ప్రక్రియలో ఉందన్నారు. ఎస్బీఐ ఫ్రాడ్‌గా గుర్తించిన విషయాన్ని జులై 1న ఆర్‌కామ్ బీఎస్ఈకి సమాచారం ఇచ్చింది. ఆర్‌కామ్, దాని అనుబంధ సంస్థలు వివిధ బ్యాంకుల నుంచి రూ.31వేల కోట్లకు పైగా అప్పులు తీసుకున్నాయి. ఈ నిధులను ఆ సంస్థ అక్రమంగా వివిధ గ్రూప్ సంస్థలకు మళ్లించినట్టు గుర్తించామని ఎస్బీఐ వెల్లడించింది. ఆర్‌కామ్‌కు అత్యధికంగా ఎస్బీఐ రూ.3,000 కోట్ల పైగా రుణాలు ఇచ్చింది. ఇందులో 2016 ఆగస్టు నాటికి రూ. 2,227.64 కోట్ల ఫండ్ బేస్డ్ ప్రిన్సిపల్ బకాయిలు, రూ. 786.52 కోట్ల నాన్ ఫండ్ బేస్డ్ బ్యాంక్ గ్యారంటీ అప్పులున్నాయి. ఇంతక్రితం 2020లోనూ ఓ సారి ఈ సంస్థను ఎస్‌బిఐ ఫ్రాడ్‌గా గుర్తించింది. సుప్రీం తీర్పు ఉత్తర్వులతో 2023 మార్చిలో దీన్ని వెనక్కి తీసుకుంది. తాజాగా మళ్లీ ఈ ఖాతాను ఫ్రాడ్‌గా గుర్తించింది.

## ఐదు రాష్ట్రాల్లోనే 50 శాతం జీఎస్టీ చెల్లింపుదారులు




వస్తు సేవల పన్ను (జీఎస్టీ) చెల్లింపుదారుల్లో దాదాపు 50 శాతం మంది వరకు ఐదు రాష్ట్రాల్లోనే ఉన్నారని ఎస్‌బిఐ రీసెర్చ్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. జీఎస్టీ అమలులోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎస్బీఐ రీసెర్చ్ ఓ రిపోర్ట్‌ను విడుదల చేసింది. ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచే సుమారు 50 శాతం పన్ను చెల్లింపుదారులు ఉన్నారని తెలిపింది. యూపీ 13.2 శాతం పన్ను చెల్లింపుదారులతో టాప్‌లో ఉంది. ఆ తర్వాత స్థానంలో మహారాష్ట్ర (12.1 శాతం), గుజరాత్ (8.4 శాతం), తమిళనాడు (7.7 శాతం), కర్నాటక (6.9 శాతం) ఉన్నాయి. బీహార్ పన్ను చెల్లింపుదారుల వాటా 4.3 శాతంగా ఉండగా.. జిఎస్‌టి వసూళ్లలో మాత్రం 2.8 శాతం వాటానే కలిగి ఉంది. తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక వంటి రాష్ట్రాలు జీఎస్టీ వసూళ్లలో ముందున్నప్పటికీ.. జీఎస్టీ చెల్లింపుదారుల సంఖ్య తక్కువగా ఉంది. ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గడ్, జమ్మూ, అండ్ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు మొత్తం పన్ను చెల్లింపుదారుల సంఖ్యలో 1.4 శాతం లేదా అంతకంటే తక్కువ వాటాను కలిగి ఉన్నాయి.

## టెస్టుల్లో అన్షుల్ కాంబోజ్ అరంగేట్రం.. మాంచెస్టర్‌లో ఇండియా ఫస్ట్ బ్యాటింగ్



**మాంచెస్టర్ :** ఇంగ్లండ్‌తో జరుగుతున్న నాలుగవ టెస్టులో ఇండియా ఫస్ట్ బ్యాటింగ్ చేయనున్నది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్.. ముందుగా ఫీల్డింగ్ ఎంచుకు న్నాడు. భారత జట్టులో ఈ మ్యాచ్ కోసం మూడు మార్పులు చేశారు. కరుణ్ నాయర్ స్థానంలో సాయి సుదర్శన్‌ను తీసుకున్నారు. నితీశ్ రెడ్డి స్థానంలో శార్దూల్ ఠాకూర్, ఆకాశ్ దీప్ స్థానంలో అన్షుల్ కాంబోజ్‌కు చోటు కల్పించారు. ఈ మ్యాచ్‌లో వాషింగ్టన్ సుందర్ ఆడుతున్నాడు. అయితే టెస్టుల్లో కాంబోజ్ అరంగేట్రం చేయనున్నాడు. రైట్ ఆర్మ్ మీడియం పేసర్ అయిన కాంబోజ్.. దేశవాళీ క్రికెట్‌లో హర్యానాకు ఆడుతాడు. అయితే ఇటీవల ముగిసిన రంజీ ట్రోఫీలో.. కేరళతో జరిగిన మ్యాచ్‌లో అతను ఒక ఇన్నింగ్స్‌లో పది వికెట్లు తీసి రికార్డు క్రియేట్ చేశాడు. భారత్ తరపున టెస్టు క్రికెట్ ఆడుతున్న 318వ క్రికెటర్‌గా కాంబోజ్ నిలిచాడు. అతను 24 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడు. వాటిల్లో 79 వికెట్లను తీసుకున్నాడు. ఇండియా ఏ తరపున అతను చివరి మ్యాచ్ ఆడాడు. నార్తంప్టన్‌లో ఇంగ్లండ్ లయన్స్ జట్టుతో ఆ మ్యాచ్ జరిగింది. దాంట్లో అతను రెండు ఇన్నింగ్స్‌లో రెండేసి వికెట్లు తీసుకున్నాడు. బ్యాటింగ్‌లో 51 రన్స్ చేశాడు. ఆ మ్యాచ్ డ్రా అయ్యింది. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరపున కాంబోజ్ ఆడుతాడు. సీఎస్కే తరపున ఈ సీజన్లో 8 మ్యాచ్‌లు ఆడి 8 వికెట్లు తీసుకున్నాడతను. ఐపీఎల్ 2024లో ముంబై అతను అతను మూడు మ్యాచ్‌లు ఆడాడు. వాటిల్లో రెండు వికెట్లు తీసుకున్నాడు. ప్రస్తుత టెస్టు సిరీస్‌లో ఇంగ్లండ్ 2-1 తేడాతో ఆధిక్యంలో ఉన్న విషయం తెలిసిందే.

# జర్నలిజంలో విప్లవాత్మక మార్పులు

**పరిస్థితులకు అనుగుణంగా మీడియా ప్రతినిధులు మారాలి..**
**మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు శిక్షణ..**
**మీడియాలో మారుతున్న పరిస్థితులను అలవర్చుకోవాలి..**
**మీడియా అకాడమి చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి**





**రాజేంద్రనగర్,జులై23(సూర్యరేఖ)** జర్నలిజంలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీ భవనంలో రంగారెడ్డి జిల్లా ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల కు నిర్వహిస్తున్న రెండు రోజులపాటు శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు.ప్రస్తుతం డిజిటల్ మీడియా రంగంలో సాంకేతికతతో వేగంగా వార్తల సేకరణ సులభం అవుతుంది తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జర్నలిస్టులకు కావలసిన శిక్షణ ఇవ్వడానికి మీడియా అకాడమి అన్ని చర్యలను చెప్పటి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణ కోసం ఎవరు దరఖాస్తు చేసుకున్న వారికి శిక్షణ ఇవ్వనున్నామని అన్నారు.మీడియాలో కొనసాగుతున్న వ్యక్తులు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమను తాము మార్చుకోవాలని అప్పుడే వారు విజయ వంతం అవుతారని తెలిపారు.ఈ సందర్భంగా ప్రముఖ సంపాదకులు కే.శ్రీనివాస్ మాట్లాడుతూ. తెలంగాణ జర్నలిజం గతం, వర్తమానం,భవిష్యత్తు – మీడియా ధోరణులు, ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు.సోషల్ మీడియా యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు. సాంకేతికతతో మీడియా రంగంలో విప్లవాత్మక మైన మార్పులు చోటు చేసుకున్నాయని చెప్పారు. ఆ మార్పులకు అనుగుణంగా మారకపోతే వెనకబడిపోయే ప్రమాదముంటుందని అన్నారు. తొందరలో ఇంకా అడ్వాన్స్డ్ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని అభిప్రాయ పడ్డారు. సీనియర్ జర్నలిస్ట్ ఉడుముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ. ఫేక్ న్యూస్,సైబర్ క్రైమ్,సోషల్ మీడియా,ఫ్యాక్టు చెక్,మొదలగునవి టెక్నికల్‌గా ఏలా ఉపయోగించాలో జర్నలిస్టులకు సవివరంగా తెలియజేశారు.సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ...నేర వార్తల సేకరణలో తీసుకోవల సిన జాగ్రత్తలు,చట్టాలపై అవగాహన ఉండాలని వార్తలు సేకరించే ముందు నిజనిర్ధారణ చేసుకొని చేసుకుని వ్రాయాలని ఆయన సూచించారు. అలాగే నేర వార్తలలో చేయాల్సినవి చేయకూడనివి అంశాలపై క్లుప్తంగా వివరించారు. సీనియర్ జర్నలిస్ట్ దిలీప్ రెడ్డి మాట్లాడుతూ... సమాచార హక్కు చట్టం-2005 గురించి సమగ్రంగా వివరించి జర్నలిస్టుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వర రావు ఐజేయూ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి నాయకులు మాజీద్,టీయూడబ్ల్యూజె రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా,కార్యదర్శి మేకల సత్యనారాయణ రంగారెడ్డి జిల్లా డిపిఆర్ఓ పి.సి.వెంకటేశం మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి,రాజేంద్రనగర్ సర్కిల్ టియుడబ్ల్యూజే అధ్యక్షుడు మేకల దామోదర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు, మేకల దామోదర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం

**సహకరించిన విద్యాసంస్థలకు ధన్యవాదాలు తెలిపిన ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజ్ కుమార్**

**మంథని :** రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొన్ని వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందులో భాగంగా బుధవారం మంథని మండల కేంద్రంలో విద్యా సంస్థల బంద్ విజయవంతం అయింది. ఎస్ఎఫ్ఐ మంథని మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను బంద్ చేయించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐజిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజకుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్నటువంటి ఎంఈఓ, డీఈవో పోస్టులను భర్తీ చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకు పక్కాబావనాల నిర్మించాలని, ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని, విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని, ఖాళీగా ఉన్నటువంటి లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని అలాగే విద్యార్థులకు ఉచిత బస్ పాసులు అందించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన విద్యా విధానం 2020 విధానాన్ని అమలు చేయకుండా చూడాలనే డిమాండ్లతో నేడు ఈ బంద్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విద్యా రంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ బంద్ కు సహకరించిన ప్రైవేటు మరియు ప్రభుత్వ విద్యాసంస్థల ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రజినీకాంత్, గణేష్, రోహిత్,ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.




# రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



**కరీంనగర్ :** కాంగ్రెస్ రైతాంగానికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని , రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ బిజెపి కిసాన్ మోర్చా కరీంనగర్ జిల్లా ఇన్చార్జి , రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ , జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా నేతలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో , వరంగల్ రైతు డిక్లరేషన్ తో రైతులకిచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 19 నెలలు గడిచిపోయిందని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలన్నీ బేషరతుగా అమలు చేయాలని , వరంగల్ రైతు డిక్లరేషన్ లో పేర్కొన్న అంశాలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రూ.2 లక్షల రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయాలని, పది రకాల పంటలకు వరి, మొక్కజొన్న, కందులు , సోయాబీన్ , పత్తి , మిర్చి , పసుపు , ఎర్రజొన్న , చెరుకు , జొన్న పంటలకు రూ.500 బోనస్ చెల్లించాలని , రైతు భరోసా ఎకరాకు 15 వేలు చెల్లించాలని, రైతు భరోసాను కౌలు రైతులకు వర్తింపజేయాలని , వ్యవసాయ కూలీలకు 12 వేలు చెల్లించాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని అమలు చేయాలని, సబ్సిడీపై రైతులకు వ్యవసాయ యాంత్రిక పరికరాలు అందించాలని, పండ్ల తోటను ఆదుకోవాలని , ప్రతి జిల్లాలో విజిలెన్స్, మానిటరింగ్ విభాగం ఏర్పాటుచేసి నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి., జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, మహేందర్ రెడ్డి, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం గ్రాండ్ సక్సెస్

**200 కోట్ల మంది ఉచిత ప్రయాణం**
**6680 కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్న మహిళలు**
**హర్షం వ్యక్తం చేస్తున్న మహిళా లోకం**

**యాదగిరిగుట్ట :** మహాలక్ష్మి పథకం పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సులలో మహిళలకు ప్రవేశపెట్టిన ఉచిత ప్రయాణం పథకం గ్రాండ్ సక్సెస్ అయ్యింది. 2023 డిసెంబర్ 9వ తేదీన ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు . దిగ్విజయంగా కొనసాగుతున్న ఈ పథకం ఉత్సవాలు నిర్వహించుకుంటుంది. ఈ పథకం పట్ల మహిళా లోకం పూర్తి సంతృప్తిని హర్షాన్ని వ్యక్తం చేస్తోంది. ఈ రోజు వరకు 200 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఈ పథకాన్ని వినియోగించుకున్నారు. తద్వారా 6680 కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్నారు. ప్రస్తుతం ఏ బస్సులో చూసినా మహిళా ప్రయాణికులే అత్యధికంగా కనిపిస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈ పథకం జనాకర్షక పథకంగా కనిపిస్తున్న ప్పటికీ, మహిళా సాధికారతకు ఎంతగానో తోడ్పడుతోంది. ఇతర రాష్ట్రాలకు కూడా ఈ పథకం ఆదర్శంగా మారుతుంది. కోట్ల రూపాయల ఆర్థిక భారాన్ని ఎన్ని రోజులు మోస్తారు ...ఏదో ఒక రోజు ఈ పథకానికి స్వస్తి పలుకుతారు.... అని విమర్శలు గుప్పించిన వారి నోళ్లకు తాళాలు పడ్డాయి. రోజురోజుకు ఇనుమడించిన ఉత్సాహంతో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, ఈ పథకాన్ని కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం భేష్ అనిపించుకుంటుంది. మహిళా లోకం అభిమానాన్ని ఈ పథకం చూరగుంది. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట డిపో యాదాద్రి బస్ స్టేషన్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు .ఏసిపి శ్రీనివాస్ నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేయగా ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పావని, అలాగే జిల్లా పరిషత్ బాలికలు పాల్గొన్నారు .ప్రతిరోజు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళలకు బహుమతులే కాకుండా శాలువాలతో సత్కరించారు .జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రత్యేకంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు ఏసిపి శ్రీనివాస్ నాయుడు తన చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సిహెచ్ మురళీకృష్ణ ,అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ ,గ్యారేజ్ ఇంచార్జ్ హనుమాన్ నాయక్, ముత్యాలు, మనోజ్ కుమార్ తో పాటు డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## దక్షిణ భారతదేశంపై తమ ఆధిపత్యాన్ని చెలాయించడం కోసమే హిందీ భాష..

**ఉత్తరాదిలో నివసించే ఎవరైనా తెలుగులో మాట్లాడతారా?**
**వెన్నెముక లేనివారు మన గొంతులను వినిపిస్తే, దక్షిణాది గొంతు ఎప్పటికీ వినిపించదు**
**పవన్‌కి గట్టి కౌంటర్ ఇచ్చిన బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి**

**హైదరాబాద్ :** ప్రస్తుతం దేశవ్యాప్తంగా హిందీ భాష వివాదం నడుస్తుంటే ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హిందీకి మద్దతుగా నిలుస్తున్న విషయం తెలిసిందే. ఒకప్పుడు హిందీ భాషను బలవంతంగా రుద్దుతున్నారంటూ వ్యాఖ్యలు చేసిన పవన్ ఇప్పుడు హిందీని అందరం నేర్చుకోవాలని ఢిల్లీ పెద్దల ముందు గులాంగా మారాడు. అయితే ఇటీవల బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హిందీ భాష గురించి మాట్లాడుతూ.. హిందీ ఇంపోజిషన్‌ను వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. ఉర్దూ మిక్స్ తెలుగు ఉండే తెలంగాణ లీడర్లు సైతం హిందీని ఎందుకు వ్యతిరేకిస్తున్నారో అర్థం కావడం లేదంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలపై గట్టిగా కౌంటర్ ఇచ్చాడు. రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి పవన్‌ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. కొంతమందికి ఎప్పుడు అర్థమవుతుంది?! హిందీని రుద్దడం కేవలం భాష గురించే కాదని. ఇది ఉత్తర (ఆర్యులు) భారతదేశంకి చెందిన వారు దక్షిణ (ద్రావిడ) భారతదేశంపై తమ ఆధిపత్యాన్ని చెలాయించడమే. వారు తాము ఉన్నతమైనవారమని, మనం తక్కువవారమని చూపించడానికి ప్రయత్నిస్తున్నారు. నాకు హిందీ/ఉర్దూ (రెండు ఒకటే) చాలా బాగా వచ్చు, మరి ఉత్తరాదిలో నివసించే ఎవరైనా తెలుగులో మాట్లాడతారా? వెన్నెముక లేనివారు మన గొంతులను వినిపిస్తే, దక్షిణాది గొంతు ఎప్పటికీ వినిపించదంటూ పవన్‌కి గట్టి కౌంటర్ ఇచ్చాడు.

## బోయిన్ పల్లి వ్యవసాయ మార్కెట్‌ను రైతు కమిషన్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు

**హైదరాబాద్ :** సికింద్రాబాద్ లోని బోయిన్ పల్లి వ్యవసాయ మార్కెట్ ను రైతు కమిషన్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేశారు. బుధవారం ఉదయం 6 గంటలకే బోయిన్ పల్లి మార్కెట్ కు కమిషన్ బృందం చేరుకొని దాదాపు గంటన్నర వరకు మార్కెట్ లో పర్యటించి అక్కడి సమస్యలు, అధికారుల నిర్లక్ష్యాన్ని గుర్తించారు. వివిధ రాష్ట్రాల నుండి బోయిన్ పల్లి మార్కెట్ కు వచ్చిన రైతులు, వ్యాపారులతో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, భవానీ రెడ్డి మాట్లాడారు. గత నాలుగు రోజులుగా మార్కెట్ సెక్రెటరీ అందుబాటులో లేకపోవడంతో కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అతడిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. బోయిన్ పల్లి మార్కెట్ లో రైతుల నుండి కొనుగోళ్లు, అమ్మకాల పై ఆరా తీశారు.అధికారుల చాంబర్లు, రసీదులు, అటెండెన్స్ రిజిస్టర్, రికార్డులను చెక్ చేశారు. బోయిన్ పల్లి మార్కెట్ లో అమ్మకాలు కొనుగోళ్లకు సంబందించిన డేటాను సేకరించారు. అదే విధంగా కూరగాలయ వ్యర్థాలు ద్వారా బయో గ్యాస్ ప్లాంట్ ను పరిశీలించాడు. ప్లాంట్ పనిచేయడం లేదని తెలుసుకొని మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. బోయిన్ పల్లి మార్కెట్ కు పక్క రాష్ట్ర ల కూరగాయాలు వస్తున్నాయి చెన్నై, నెల్లూరు, యుపి, ఎంపి, మహారాష్ట్రాల నుంచి వస్తున్నట్లు తెలుసుకున్నారు. బోయిన్ పల్లి మార్కెట్ ను పరిశీలించిన బృందంలో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు రాములు నాయక్, భవానీ రెడ్డి, కమిషన్ అధికారులు హరి వెంకట ప్రసాద్, మహేష్ తదితరులు వున్నారు


## కోట రాజబాబును సన్మానించిన మంథని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు

**మంథని :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కోట రాజబాబు కు కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పెద్దపల్లి జిల్లా నాయకుడు గోటికార్ కిషన్ జీ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారంమహాదేవపూర్ లోని ఆయన నివాసంలో మంథని కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు గోటికార్ కిషన్ జీ,స్వర్ణకార సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి వంగల తిరుమలేష్, నాయకుడు భీముని లింగయ్య లుమర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అంధించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కిషన్ జీ మాట్లాడుతూ ఒక బీసీ నాయకుడు ప్రజల ఆదరణ పొంది మహాదేవపూర్ సర్పంచ్ గా, కాలేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా ప్రజలకు సేవలు అందించిన గొప్ప నాయకుడు కోట రాజబాబు అన్నారు. మహదేవ్పూర్ మండల కేంద్రం నుండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న రాజబాబు సేవలను గుర్తించిన మంత్రి శ్రీధర్ బాబు ఆయనకు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పదవి ఇవ్వడం అభినందనీయమన్నారు. రాబోయే కాలంలో రాజబాబు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామన్నారు. రాజబాబుకు ఈ పదవిని అప్పగించిన రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## ఈనెల 27వ తేదీ నుంచి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ను ప్రారంభం


**హైదరాబాద్ :** ఇండియా ఛాలెంజ్ ను ఈనెల 27వ తేదీ నుంచి ప్రారంభించనున్నారు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సంస్మరిస్తూ .. గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌కు చెందిన 8వ ఎడిషన్‌ను ఆర్గనైజ్ చేస్తున్నారు. తెలంగాణను హరిత ప్రదేశంగా మార్చేందుకు విజినరీ నేత, తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్ ఆకాంక్షించారని, ఆయన నేతృత్వంలోనే తెలంగాణ హరితంగా మారిందని మాజీ ఎంపీ సంతోష్‌కుమార్ అన్నారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ప్రేరణతో లక్షలాది మంది రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటారు. మొక్కలు నాటడం, వాటి సంరక్షణ, కాపాడుకోవాలన్న ఉద్దేశంతో గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌ను నిర్వహిస్తున్నారు.మాజీ రాజ్యసభ ఎంపీ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా ఉద్యమం జోరుగా సాగుతున్నది. అయితే మాజీ సీఎం కేసీఆర్ విజన్‌ను ముందుకు తీసుకెళ్లాలని, స్వచ్ఛమైన.. హరితమైన.. ఉత్తమ రేపటిని తీర్చిదిద్దేందుకు చేతులు కలపాలని సంతోష్‌కుమార్ తన ట్వీట్‌లో తెలిపారు. మార్పు కోసం మొక్కను నాటాలని, ఆ మార్పులో భాగస్వామ్యం కావాలని ఆయన తన ఎక్స్ అకౌంట్ ద్వారా పిలుపునిచ్చారు.

# వారంలో పూర్తి.. ఉస్తాద్ భగత్ సింగ్‌పై పవన్ కల్యాణ్ కామెంట్స్ వైరల్



పవన్ కల్యాణ్ హరీష్ శంకర్ కాంబినేషన్ అంటే బాక్సాఫీస్ వద్ద అంచనాలు ఏ రేంజ్‌లో ఉంటాయో తెలిసిందే. గబ్బర్ సింగ్‌తో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ కాంబోలో వస్తోన్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్ ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన ఫస్ట్ గ్లింప్స్ వీడియో నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. కాగా హరిహరవీరమల్లు జులై 24న విడుదల కానున్న నేపథ్యంలో ప్రస్తుతం ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు పవన్ కల్యాణ్. తాను నటిస్తోన్న మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్ గురించి పవన్ కల్యాణ్ చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. పవన్ కల్యాణ్ మీడియాతో చిట్‌చాట్‌లో ఆసక్తికర విషయం చెప్పి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. ఫ్యాన్స్, ఫాలోవర్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ గురించి లీక్ ఇచ్చేసి క్యూరియాసిటీ పెంచేస్తున్నాడు. ఉస్తాద్ భగత్ సింగ్ షూటింగ్ కొనసాగుతుందని.. తన పార్ట్‌కు సంబంధించిన చిత్రీకరణ ఐదారు రోజుల్లో పూర్తవుతుందని చెప్పాడు పవన్ కల్యాణ్. అంటే పవన్ కల్యాణ్ మరోవైపు ఉస్తాద్ భగత్‌సింగ్‌ను కూడా పూర్తి చేసే పనిలో ఉన్నాడని అర్థమవుతుంది. తాజా కామెంట్స్‌తో పవన్ కల్యాణ్ తన సినిమాల కమిట్‌మెంట్స్‌ను పూర్తి చేసి.. రాజకీయాలపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టబోతున్నాడంటూ ఇండస్ట్రీలో తెగ చర్చించుకుంటున్నారు. ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా శ్లోక పాత్రలో కనిపించనుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తోన్నఈ చిత్రానికి దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇంకేంటి మరి రానున్న రోజుల్లో ఉస్తాద్ భగత్ సింగ్‌కు సంబంధించి బ్యాక్ టు బ్యాక్ అప్‌డేట్స్ రెడీ అవుతున్నాయన్నమాట.

# సినీ నటుడు రానాకు ఈడీ మళ్లీ సమన్లు




ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన కేసులో రానాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి సమన్లు జారీ చేసింది. ఆగస్ట్ 11న విచారణకు హాజరు కావాలని మసన్లలో పేర్కొంది. వాస్తవానికి నేడు(జులై 23) రానా ఈడీ విచారణకు హాజరు కావాల్సింది. కానీ ఆయన గడువు పొడిగించాలని ఈడీకి విజ్ఞప్తి చేశాడు. దీంతో తాజాగా మరో తేదిని ఖరారు చేస్తూ సమన్లు జారీ చేసింది. ఆగస్ట్ 11న కచ్చితంగా హాజరు కావాలంటూ సమన్లలో పేర్కొంది. సైబరాబాద్, సూర్యాపేట, పంజగుట్ట, మియాపూర్, విశాఖపట్నంలో లోన్ యాప్‌లపై నమోదైన వేర్వేరు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్ట్ (ఈసీఐఆర్) రిజిస్టర్ చేసిన విషయం తెలిసిందే. లోన్ యాప్‌లకు ప్రచారకర్తలుగా వ్యవహరించిన నటులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు సహా మొత్తం 29 మందిని ఈసీఐఆర్‌లో చేర్చింది.

# 'ఆ జాబ్ వెట్టి చాకిరితో సమానం.. అప్పటికే భాయ్‌ఫ్రెండ్‌తో డేటింగ్'



యాంకర్‌గా కెరీర్ మొదలుపెట్టి తెలుగు స్టార్‌గా ఎదిగిన నటి అనసూయ. రంగస్థలంలో రంగమ్మత్తగా.. పుష్ప చిత్రంలో దాక్షాయణి పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. సినిమాలతో పాటు సోషల్ మీడియా ఫుల్ యాక్టివ్‌గా ఉంటోన్న అనసూయ.. తాజాగా తన ఫ్యాన్స్‌తో మీట్ ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా తన కెరీర్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. తాను ఓ వీఎఫ్ఎక్స్ కంపెనీలో పనిచేశానని అనసూయ తెలిపింది. అక్కడంతా వెట్టిచాకిరి చేయాల్సిందేనని.. ఎనిమిది గంటల పాటు వర్క్ చేయాలనే రూమ్ ఏమి ఉండదని చెప్పింది. ఒక ప్రాజెక్ట్ తీసుకుంటే ఇచ్చిన టైమ్‌లోనే ఫినిష్ చేయాలని అనసూయ వివరించింది. టైమ్‌లోనే తనను సుకుమార్, మెహర్ రమేశ్, త్రివిక్రమ్ లాంటి వాళ్లు తనను చూశారని వెల్లడించింది. ఎన్టీఆర్ నటించిన కంత్రి సినిమాకు మా టీమ్ వర్క్ చేసిందని.. అప్పుడు నేను కౌన్సిలర్‌గా, హెచ్‌ఆర్ ఉన్నానని అనసూయ వివరించింది. హాలీవుడ్‌తో పాటు తెలుగులో పలు సినిమాలకు వీఎఫ్ఎక్స్ చేశామని తెలిపింది. వీఎఫ్ఎక్స్‌లో కంపెనీలో పని చేసే సమయంలో తాను డేటింగ్‌లో ఉన్నానని అనసూయ రివీల్ చేసింది. నా లైఫ్‌లో ఒక్కరే బాయ్‌ఫ్రెండ్ ఉన్నాడని.. అతన్నే పెళ్లి చేసుకున్నాని వెల్లడించింది. అంతేకాకుండా తనకు పవిత్ర ?అనే పేరు మా అమ్మ పెట్టాలని అనుకుందని తెలిపింది. కానీ నాన్న వాళ్ల అమ్మగారి పేరు పెడదామని అనసూయ పెట్టేశారు. మా ముగ్గురికి అనసూయ, అంబిక, సాయి వైష్ణవి అని పెట్టారని గుర్తు చేసుకుంది.

ib




# రొమాంటిక్‌గా తేజ సజ్జా, రితికా నాయక్.. మిరాయి ఫస్ట్ సింగిల్ ఆన్ ది వే

హనుమాన్ సినిమాతో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్నాడు యువ నటుడు తేజసజ్జా ఈ టాలెంటెడ్ యాక్టర్ హీరోగా నటిస్తున్న మరో పాన్ ఇండియా అడ్వెంచరస్ మూవీ మిరాయి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో ఢిల్లీ భామ రితికా నాయక్  ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. సినిమా కోసం ఎదురుచూస్తున్న వారి కోసం మ్యూజికల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ వైబ్ ఉంది అప్‌డేట్ అందించారు. వైబ్ ఉంది అంటూ సాగే మెలోడీ ట్రాక్‌ను జులై 26న తెలుగుతోపాటు పలు ప్రధాన భాషల్లో విడుదల చేయనున్నట్టు ప్రకటించారు. సాంగ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో తేజ సజ్జా, రితికా నాయక్ రొమాంటిక్ ఫోజులో ఉండటం చూడొచ్చు. మిరాయి అనుకున్న షెడ్యూల్ ప్రకారమే 2025 సెప్టెంబర్ 5న పలు భాషల్లో విడుదల కానున్నట్టు ప్రకటించి సినిమా వాయిదా పుకార్లకు చెక్ పెట్టారు మేకర్స్. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ తెరకెక్కిస్తుండగా.. గౌరా హరి సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీ 2డీ, 3డీ వెర్షన్లలో ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుందని ఇప్పటికే వార్తలు రాగా.. దీనిపై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. మేకర్స్ ఇప్పటికే విడుదల చేసిన మిరాయి టైటిల్ గ్లింప్స్ వీడియోకు మంచి స్పందన వస్తోంది.

# మాస్ సినిమాతో సూర్య..



'కంగువ'తో ఓ రేంజులో దెబ్బతిన్న సూర్య.. 'రెట్రో'తో కొంతమేర పర్వాలేదనిపించుకున్నాడు. ఎందుకంటే తమిళంలో మోస్తరుగా ఆడిన ఈ చిత్రం.. తెలుగులో మాత్రం ఘోరమైన ఫ్లాప్ అయింది. ఈ క్రమంలోనే ఇప్పుడు 'కరుప్పు' మూవీతో వస్తున్నాడు. బుధవారం సూర్య పుట్టినరోజు సందర్భంగా టీజర్ రిలీజ్ చేశారు. 'కరుప్పు' అంటే తమిళంలో నలుపు అని అర్థం. మరి దర్శకనిర్మాతలు ఏం ఆలోచించారో ఏమోగానీ అదే టైటిల్‌ని యథాతథంగా ఉంచేశారు. టీజర్ చూస్తుంటే కూడా తమిళ ఫ్లేవర్ ఎక్కువగానే కనిపిస్తుంది. కాకపోతే మాస్ సీన్స్ ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో సూర్య సరసన త్రిష హీరోయిన్‌గా చేస్తోంది. ఆర్జే బాలాజీ దర్శకుడు.

Ediited Printed & Published Mekkonda Premraj  on behalf MPR publications and Printed  RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,